



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 180 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 11 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-




# రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉన్నత స్థాయి భేటీ
- టాటా ఎండీ, ఎల్ అండ్ టీ చైర్మన్, నిపుణులతో చర్చ
- ఆధునిక కంప్యూటింగ్ టెక్నాలజీతో అభివృద్ధికి బాటలు
- వ్యాలీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై టాస్క్‌ఫోర్స్
- అనువైన ప్రాంతం గుర్తించే బాధ్యత దానికే..
- రాష్ట్ర యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
హైదరాబాద్‌లోని ఐటీ వ్యాలీ తరహాలో.. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 'క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ వ్యాలీ'ని స్థాపించే దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వెలగపూడి సచివాలయంలో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ఎల్ అండ్ టీ చైర్మన్, ఎండీ ఎస్ఎన్ సుబ్రమణియన్ తదితరులతో చంద్రబాబు ప్రత్యేక భేటీని నిర్వహించారు. రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి అనువైన చర్యలు చేపట్టడంపై సమీక్షించారు. రాష్ట్రంలో యువతకు క్వాంటమ్ టెక్నాలజీలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలతో

మిగతా 2

# కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ!

## లిబరల్ పార్టీ నేతకు ఊహించని విజయం!





**కెనడా :** కెనడా రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. లిబరల్ పార్టీ నూతన నేతగా, తదుపరి ప్రధానమంత్రిగా మార్క్ కార్నీ ఎన్నికయ్యారు. జస్టిన్ ట్రూడో జనవరిలో ప్రధాని పదవి నుంచి వైదొలగనున్నట్లు ప్రకటించడంతో ఈ పరిణామం అనివార్యమైంది. లిబరల్ పార్టీ పగ్గాలు చేపట్టేందుకు పలువురు సీనియర్ నేతలు పోటీ పడినప్పటికీ, అనూహ్యంగా బ్యాంక్ ఆఫ్ కెనడా మాజీ గవర్నర్ మార్క్ కార్నీ విజయం సాధించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

**కలిసొచ్చిన అనుభవం :** 59 ఏళ్ల మార్క్ కార్నీ రాజకీయ అనుభవం లేకున్నా, ఆర్థిక రంగంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, ప్రపంచవ్యాప్తంగా ఆయనకు లభించిన గుర్తింపు ఆయనకు కలిసొచ్చాయి. రెండో స్థానంలో నిలిచిన క్రిస్టియా ఫ్రీలాండ్ వంటి రాజకీయ కురువృద్ధుడిని ఓడించి కార్నీ పార్టీ సారథిగా ఎన్నికవడం ఒక సంచలనమే. దీంతో జస్టిన్ ట్రూడో తొమ్మిదేళ్ల పాలనకు తెరపడినట్లైంది. ఈ ఎన్నికల్లో పార్టీ సభ్యులు భారీగా పాల్గొన్నారు. దాదాపు 150,000 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, కార్నీకి 131,674 ఓట్లు వచ్చాయి. ఇది మొత్తం ఓట్లలో

మిగతా 2

# ట్రంప్ వర్సెస్ జెలెన్‌స్కీ

## అమెరికా-ఉక్రెయిన్ సంబంధాలలో చీలిక?



**వాషింగ్టన్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకు పడ్డారు. అమెరికా నుంచి వందల బిలియన్ డాలర్ల సొమ్ము తీసుకున్నా జెలెన్‌స్కీకి కృతజ్ఞత లేదని ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్, జెలెన్‌స్కీని "పసిబిడ్డ నుంచి చాక్లెట్ లాక్కొన్నంత తేలిగ్గా" అమెరికా నుంచి నిధులు పొందుతున్నారని ఆరోపించారు. అంతేకాదు, పుతిన్‌తో మంచి సంబంధాలున్నప్పటికీ, తాను రష్యా విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించానని, ఆంక్షలు విధించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ కూడా ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తున్నారు. స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తే కీవ్ సేనలు కుప్పకూలుతాయని హెచ్చరించారు. ఉక్రెయిన్ ఓటమి అనివార్యమని, యుద్ధాన్ని ఆపాలని కోరుకోవడం వాస్తవికత అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల, ఖనిజాల ఒప్పందం కోసం అమెరికా వెళ్లిన జెలెన్‌స్కీ, శ్వేతసౌధంలో జరిగిన వాగ్వాదం కారణంగా సంతకాలు చేయకుండానే తిరిగి వచ్చేశారు. ఆ తర్వాత అమెరికా నుంచి కీవ్‌కు సైనిక, ఇంటెలిజెన్స్ సహాయం నిలిచిపోయింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రష్యా దాడులను ముమ్మరం చేసింది. ట్రంప్ తన హయాంలో రష్యా గ్యాస్ పైప్‌లైన్‌పై ఆంక్షలు విధించారు. ఈ

మిగతా 2

హోప్ హైలాండ్‌లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన

# ప్రణాళికను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** హోప్ హైలాండ్‌లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు

మిగతా 2

# వైసీపీకి భారీ సవాళ్లు..

## జగన్ ఏం చేస్తారో ..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప.. అసెంబ్లీకి రానని మంకు పట్టు పట్టిన వైసీపీ అధినేత జగ న్.. ఇలానే వ్యవహరిస్తే.. రాబోయే రోజుల్లో ఆయనకు మరిన్ని సవాళ్లు ఎదురవడం ఖాయమని అంటున్నా రు పరిశీలకులు. ప్రస్తుతం పార్టీ పరిస్థితి ఏమాత్రం బాగోలేదని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీ ఉన్న పరిస్థితిని అంచనా వేస్తే.. అనేక సవాళు ఎదురవుతున్నాయని అంటున్నారు. 2014, 2019 ఎన్నికల్లో జగన్ ప్రతిభ వేరు. ఆయన వ్యవహారం వేరు. ప్రజల్లో ఉన్న సింపతీ వేరని లెక్కలు కడుతున్నారు. కానీ, ఒక చాన్స్ ఇచ్చిన తర్వాత.. జగన్ గ్రాఫ్ పడిపోవడంతోపాటు.. పార్టీ కూడా కుదేలైంది. నాయకులు చిన్నాభిన్నం అయ్యారు. పార్టీ జెండా మోసేవారు గ్రామీణ స్థాయిలో ఎవరూ కనిపించడం లేదు. ఒకప్పుడు కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల

మిగతా 2

# సమరానికి సై - కేసీఆర్ కీలక నిర్ణయం..!!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణలో రాజకీయ సమీకరణాలు ఆసక్తిగా మారుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ కావాలని నిర్ణయించారు. ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలోనూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న లెక్కలు తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావటంతో ఇప్పుడు కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల కేంద్రంగా కొత్త వ్యూహాలు అమలు చేసేందుకు అధికార – విపక్ష పార్టీలు సిద్దం అవుతున్నాయి. ఈ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ మేరకు ఇప్పటికే పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్సీలు – ఎమ్మెల్యేల తో కేసీఆర్ కీలక భేటీ ఏర్పాటు చేసారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని టార్గెట్ చేయటం పై కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయనున్నారు. బరిలో ఒకరా .. ఇద్దరా తాజాగా పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం చేసారు. కాగా 12వ తేదీ నుంచి 27వ తేదీవరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల

మిగతా 2

# తెలంగాణలో టీడీఆర్ స్కాం.. తీవ్ర ఆరోపణలు చేసిన కేటీఆర్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలో భారీ స్కామ్ జరుగుతోందని, టీడీఆర్ బాండ్ల పేరుతో వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని టీమ్ సిద్ధమవుతోందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో రేవంత్‌కు చెందిన నలుగురు వ్యక్తులు విచ్చలవిడిగా టీడీఆర్లు కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. **అందాల పోటీపై విమర్శలు :** తెలంగాణ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్న నిధులపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'ఫార్ములా ఈ-రేసుకు రూ. 45 కోట్లు ఖర్చు చేయడాన్ని తప్పుపట్టిన వారు ఇప్పుడు అందాల పోటీకి రూ. 200 కోట్లు ఖర్చు చేయాలనుకుంటున్నారు. దీని వల్ల రాష్ట్రానికి ఎలాంటి లాభం?' అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజాధనం వృథా చేస్తున్నదని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. **కేసీఆర్ అసెంబ్లీకి హాజరు :** ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్

మిగతా 2

# యనమల రగిలిపోతున్నారా ?

## ఇక పొత్తులలో భాగంగా జనసేన బీజేపీలకు చెరి ఒక సీటూ ఇచ్చి టీడీపీ మూడు సీట్లు తీసుకుంది



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడుకి చట్టసభలతో రుణం తీరిపోయింది. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వం ఈ నెల 30తో ముగుస్తోంది. కొత్త వారు సభకు వస్తారు. అయిదు ఖాళీలు అయితే అందులో యనమల సీటు ఒకటి. ఇక పొత్తులలో భాగంగా జనసేన బీజేపీలకు చెరి ఒక సీటూ ఇచ్చి టీడీపీ మూడు సీట్లు తీసుకుంది. ఈ సీట్లలో యనమల రామకృష్ణుడుకు చోటు దక్కలేదు. ఆ మాటకు వస్తే రేసులో ఏ దశలోనూ యనమల పేరు కనిపించలేదు. ఆశావహులు ఫలానా వారు అని ఎన్నో పేర్లు బయటకు వచ్చాయి కానీ యనమల గురించి మాత్రం ఎక్కడా వినిపించలేదు. ఈ క్రమంలో అనుకున్నంతా అయింది అని అంటున్నారు. యనమల రామకృష్ణుడికి రాజకీయంగా శాశ్వత విశ్రాంతిని ఇచ్చే విధంగా ఈ ఎంపిక జరిగింది అని అంటున్నారు. యనమల చంద్రబాబుల మధ్య బంధం గొప్పది. 1995 ఎపిసోడ్‌లో యనమల

మిగతా 2


నాదెండ్లకి ఘన స్వాగతం పలికిన

# అమలాపురం జనసేన లీడర్స్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశానికి అమలాపురం విచ్చేసిన రాష్ట్ర సివిల్ సప్లై శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసిన అమలాపురం మున్సిపల్ జనసేన పార్టీ కౌన్సిలర్స్ ఏడిద శ్రీను, పిండి అమరావతి, తిక్కా సత్య లక్ష్మి, గోలకోటి విజయలక్ష్మి, గండి హారిక, పడాల శ్రీదేవి పాల్గొన్నారు.

# మాజీ వైసీపీ నేతలకు చుక్కలు కనిపిస్తున్నాయా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో లెక్కలు పక్కాగా ఉంటాయి. అటూ ఇటూ బలాబలాలు మోహరించిన తరువాత ఎదురు బొదురు రాజకీయ సమరం సాగించిన తరువాత ఒకరు విజేత అవుతారు. ఆనక ఆ రెండవ శిబిరం నుంచి గెలుపు శిబిరం వైపునకు దూకితే అందలాలు అందుతాయా వారిని వారితో పడిన గత రాజకీయ ఇబ్బందులను ఈ వైపు వారు మరచిపోతారా అన్నది చర్చ. మరి ఇంత చిన్న లాజిక్ మిస్ అయి ఈ వైపు

మిగతా 2

సమస్యల పరిష్కారానికి

# చొరవ చూపాలి

## డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన ఐఏఎస్



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఐదుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## పట్టుదలతో సాధ్యమే!

మార్చి 15తో ఇంటర్ పరీక్షలు ముగియనుండగా, 17 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభమై ఈనెల చివరివరకూ కొనసాగుతాయి. పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అయితే, ఈ రోజుల్లో పరీక్షలు విద్యార్థులపై అత్యధిక ఒత్తిడిని కలిగిస్తున్నాయి. పరీక్షా ఫలితాలు వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయన్న భావన వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఈ ఒత్తిడి వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమాజంలో వున్న పోటీ భావన, ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో టీచర్ల అధిక అంచనాలు ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అయితే, సరైన ప్రణాళిక, సమర్థవంతమైన అధ్యయనం, ఆరోగ్య సంరక్షణ ద్వారా ఈ కాలాన్ని సులభంగా ఎదుర్కోవచ్చు. జీవితంలో విజయం సాధించడానికి క్రమశిక్షణ, శ్రమ, ఆత్మవిశ్వాసం అవసరం. మార్కులు తక్కువ వచ్చినవారు, తరగతి గదిలో మొద్దబ్బాయిలుగా ముద్ర పడినవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన ఉదాహరణలు అనేకం వున్నాయి. విద్య యొక్క వేర్లు చేదుగా వుంటాయి. కానీ, దాని ఫలాలు తీపిగా వుంటాయి. ఈసారి మార్చి మొదటివారం నుంచే ఎండలు, వడగాడ్పుల తీవ్రత కూడా ఎక్కువగానే వుంటుందని నిపుణులు చెబుతున్నారు. వెంటిలేషన్ లేని గదులు, రేకుల షెడ్లలో పరీక్షలు రాసే విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని, ఏమాత్రం అజాగ్రత్త వహించినా వడదెబ్బ బారిన పడే ప్రమాదం వుందని చెబుతున్నారు. దీనికితోడు పిల్లలు— ఏం చదవాలి? ఎలా చదవాలి? అన్న టెన్షన్‌తో సరిగ్గా తినలేరు, నిద్రపోలేరు. ఆ తర్వాత కూడా పాస్ అవుతామో, ఫెయిల్ అవుతామోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి, పెద్దపెద్ద ఉద్యోగాలలో స్థిరపడాలని, తాము సాధించలేనిది తమ పిల్లల ద్వారా సాధించాలని కలలుగంటారు తల్లిదండ్రులు. వారి ఆశలను, ఉపాధ్యాయులు మెడకు తగిలించే ర్యాంకుల గుదిబండను మోయలేక, వాటిని నెరవేర్చుతామో లేదోనన్న ఆత్మన్యూనతా భావంతో, క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 'చదువురాని వాడినని దిగులు చెందకు/ ఏమి చదివి పక్షులు పైకెగర గలిగెను/ ఏ చదువు వల్ల చేపపిల్ల ఈద గలిగెను' అంటారో కవి. కార్పొరేట్ స్కూళ్ల ర్యాంకుల మాయాజాలంలో కొట్టుకుపోకుండా తమ బిడ్డల ఆసక్తిని గుర్తించి, ప్రోత్సహించాలి. ఎవరో ఏదో చేశారని, మనవాడూ అదే చెయ్యాలన్న అతి అంచనాలు పోతే, బిడ్డలపై శక్తికి మించిన భారం మోపినట్లవుతుంది. అదే సమయంలో పరీక్షలకు భయపడాల్సిన పనిలేదు. పరీక్షలు, మార్కులు మాత్రమే మనిషి జీవితాన్ని నిర్ణయించవు. అవి జ్ఞానానికి ఒక అంచనా మాత్రమే. శక్తి మేరకు కృషి చేయడం ముఖ్యం. ప్రతి విజయం-ప్రయత్నించాలనే నిర్ణయంతోనే మొదలవుతుంది. విజయం రాత్రికి రాత్రే లభించదు. 'విజయం సాధించడమే అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు— కొనసాగించాలనే పట్టుదలే ముఖ్యం' అంటారు విన్‌స్టన్ చర్చిల్. విద్యార్థులు ర్యాంకులు తెచ్చే యంత్రాలు కాదు. పోటీతత్వం వారిని యాంత్రికంగా మార్చేస్తోంది. చదువొక్కటే కాదు— ఆటపాటలతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. 'మనసు నింపాల్సిన పాత్ర కాదు రగిలింపజేయాల్సిన నిప్పు' అంటారో కవి. ఇవాళ ఓడినా రేపు గెలుస్తామన్న ఆశను మనసులో రగిలించాలి. అది తమ లక్ష్యం కోసం నిరంతరం శ్రమించేలా, పరితపించేలా చేస్తుంది. ఒకవేళ పరీక్షలలో ఫెయిల్ అయినా నిరుత్సాహపడాల్సిన పనిలేదు. వారికి ఆసక్తి వున్న రంగంలో ప్రోత్సహించాలి. ప్రపంచంలోని ఏ మారుమూలనున్న ఇంట్లోనైనా రాత్రవగానే స్విచ్ వేస్తే ఎలక్ట్రిక్ బల్బు వెలుగులు విరజిమ్ముతుంది. చిన్నతనంలో మొద్దబ్బాయిగా ముద్రపడి, ఆ తర్వాత గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగిన థామస్ ఆల్వా ఎడిసన్ ఆ బల్బును కనుగొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ నిగూఢంగా గొప్ప శక్తి దాగివుంటుంది. దాన్ని గుర్తించి, వెలికితీయ గలిగితే ప్రతి విద్యార్థీ ఒక ఎడిసన్‌లా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ!

85.9 శాతం. ఆయన ప్రత్యర్థులు క్రిస్టియా ఫ్రీలాండ్‌కు 11,134, కరీనా గౌల్డ్‌కు 4,785, ఫ్రాంక్ బేలిస్‌కు 4,038 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ భారీ విజయం కార్నీకి పార్టీలో ఎంతటి ఆదరణ ఉందో చెప్పకనే చెబుతోంది.

**క్లిష్ట సమయంలో కార్నీ పగ్గాలు :** ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ నుంచి సుంకాల ముప్పు వంటి సమస్యలు కెనడాను కలవరపెడుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో మార్క్ కార్నీ కెనడా 24వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్థిక సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్న అనుభవం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆయనకున్న అవగాహన కెనడాకు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ట్రంప్ వర్సెస్ జెలెన్‌స్కీ

పైప్‌లైన్ ద్వారా ఐరోపాలోని జర్మనీకి గ్యాస్ సరఫరా అవుతుంది. ట్రంప్ చర్యలు అమెరికా-రష్యా సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపాయనేది అప్పట్లో చర్చనీయాంశమైంది. తాజాగా ట్రంప్ ఈ విషయాన్ని మీడియ సమక్షంలో వ్యక్తపరిచారు.

## సమరానికి సై - కేసీఆర్ కీలక నిర్ణయం..!!

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చ జరుగుతోంది. రెండు స్థానాల్లో అభ్యర్థు లను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సంఖ్యా బలం పైన స్పష్టత వచ్చిన తరువాత ఇద్దరిని బరిలోకి దించాలా.. ఒకరినే ఖరారు చేయాలా అనేది కేసీఆర్ నిర్ణయం తీసుకోను న్నారు. ఈ సాయంత్రానికి కేసీఆర్ ఈ విషయంలో నిర్ణయం వెలువరించే అవకాశం కనిపిస్తోంది. 11న కీలక భేటీ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 నాటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసం తంలోకి అడుగుపెట్టేవేళ సిల్వర్ జూబ్లీ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. అలాగే ఏప్రిల్ 10న బీఆర్ఎస్ ప్రతినిధుల సభ హైదరాబాద్ వేదికగా జరుగ నుంది. ఇక, గతంలో అసెంబ్లీ బడ్జెట్ రోజున మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఇప్పుడు సభకు కేసీఆర్ హాజరవుతానని చెబుతున్నారు. పూర్తిగా సమావేశాలకు వస్తారా.. బడ్జెట్ ప్రసంగం నాడు మాత్రమే పరిమితం అవుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. కాగా, 11న ఎమ్మెల్యేలతో నిర్వహించే సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయాలు వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

## యనమల రగిలిపోతున్నారా ?

బాబు సీఎం కావడానికి చేసిన మేలు అంతా ఇంతా కాదు అని అంటారు. ఆయన ఆనాడు స్పీకర్ పొజిషన్ లో ఉన్నారు. ఆగస్టు సంక్షోభం సమయంలో ముందుగా ఎన్టీఆర్ పార్టీ నుంచి బాబు అశోక్ గజపతిరాజు సహా కొందరు నేతలను సస్పెండ్ చేస్తూ వారి మీద చర్యలు తీసుకోవాలని స్పీకర్ కి లేఖ రాశారు. కానీ యనమల దానిని పట్టించుకోలేదని ప్రచారంలో ఉంది. ఆనక ఎన్టీఆర్ కి మెజారిటీ లేదని పదవీచ్యుతుడ్ని చేయడం జరిగిపోయింది. సంప్రదాయానికి జడేజా భార్య విలువ అంతే కాదు మాజీ సీఎం గా సభలో మాట్లాడేందుకు ఎన్టీఆర్ కి స్పీకర్ గా యనమల చాన్స్ ఇవ్వలేదని కూడా ప్రచారంలో ఉంది. ఆనాడు సభలో అన్న గారు ఏమి మాట్లాడి ఉండేవారో అని తెలుగు జాతి ఆశగా ఎదురుచూసింది. కానీ అది జరగలేదు. ఇదంతా ఎందుకు అంటే బాబుకు అంతలా వెన్నంటి యనమల ఉన్నారు. ఆ తరువాత బాబు కూడా యనమలకు విశేష ప్రాధాన్యత కల్పించారు. పార్టీ అధికార్మలో ఉంటే యనమల మంత్రిగా కీలక శాఖలు చూసేవారు. విపక్షంలో ఉంటే ఆయనకు కేబినెట్ ర్యాంక్ కలిగిన ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పదవిని ఇచ్చి గౌవరించేవారు. అంతవరకూ ఎందుకు యనమల ఎమ్మెల్యేగా 2009లో ఓటమి చెందాక ఆయనను ఎమ్మెల్సీగా చేశారు బాబు. అలా రెండుసార్లు ఏకంగా 12 ఏళ్ళ పాటు 2013 నుంచి ఈ రోజు దాకా యనమల ఎమ్మెల్సీగా ఉన్నారు. ఈసారి కూడా ఆయనకు చాన్స్ ఇస్తారని అనుకున్నారు. కానీ జరగలేదు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు అయిన యనమలను పూర్తిగా పక్కన పెట్టేశారు అని అంటున్నారు. పార్టీలో కొత్త రక్తం కోసం ఈ ఎంపిక జరిగింది అని అంటున్నారు. మరో వైపు చూస్తే యనమల కుమార్తె దివ్యకు తుని టికెట్ ఇచ్చారు. ఆమె ఎమ్మెల్యే అయ్యారు. అల్లుడు ఏలూరు ఎంపీగా ఉన్నారు. వియ్యంకుడు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇలా ఒకే కుటుంబంలో అందరికీ పదవులు ఇవ్వడం పద్ధతి కాదనే యనమల పేరుని పరిశీలించలేదని అంటున్నారు. చంద్రబాబు వెంట ఉండి ఆయన ఉన్నతికి తన వంతుగా కృషి చేసిన యనమల తనను ఈ విధంగా దూరం పెట్టడం పట్ల రగులుతున్నారని అంటున్నారు. ఆయన తాను పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే యనమల ఎంత రగిలినా మరెంత వగచినా ఫలితం ఉంటుందా అన్నదే చర్చ. తెలుగుదేశం పార్టీ ఈ రోజున పటిష్టంగా ఉంది. సీనియర్లకు మెల్లగా రెస్ట్ ఇస్తూ పోతోంది. ఈ క్రమంలో యనమల అలిగినా కలత చెందినా చేసేది ఏమైనా ఉందా అన్నదే చర్చగా ఉంది.

## ప్రణాళికను సిద్ధం చేయాలి

అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి హోప్ ఐలాండ్ కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో టూరిజంని అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హోప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం. నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పీ.సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పీ.సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ సవాళ్లు..

కార్యక్రమాలు నిర్వహించేందుకు నేతలు భయపడిన పరిస్థితి ఉంది. ఇప్పుడు వైసీపీ పరిస్థితి కూడా ఇలానే ఉందని తెలుస్తోంది. తమపై కేసులు ఉండడం.. కూటమి సర్కారు దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో నాయకులు రావడం లేదు. ఇక, సవాళ్ల విషయానికి వస్తే.. వచ్చే ఎన్నికల నాటికి.. వైసీపీ పుంజుకోవాలంటే.. జీరో స్థాయి నుంచి రాజకీయాలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. 2014లో ఎలా అయితే.. జీరో లెవిల్ నుంచి జగన్ రాజకీయాలు చేపట్టారో.. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తు న్నారు. ఇది ప్రధానంగా వైసీపీకి పెను సవాలుగా మారే అవకాశం ఉంది. పనిచేసిన కార్యకర్తలను పట్టించుకుంటారన్న భరోసా ఇప్పటికీ ఆ పార్టీ కార్యకర్తల్లో కనిపించడం లేదు. అదేసమయంలో నాయకులు కూడా పార్టీ విషయంలో తటస్థ ధోరణినే అవలంబిస్తున్నారు. దీంతో జగన్ జీరో నుంచి పార్టీని డెవలప్ చేయాల్సి ఉంటుంది. ఇదిలావుంటే.. మరోవైపు కూటమి బలం వీగిపోయేలా కనిపించడం లేదు. పైగా.. నానాటికీ మరింత బలోపేతం అవుతున్న సంకేతాలు వస్తున్నాయి. ఇదే విషయాన్ని టీడీపీ, జనసేన నాయకులు కూడా చెబుతున్నారు. కాబట్టి ఈ ప్రభావం నుంచి కూడా వైసీపీని బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉంటుందన్న సంకేతాలు వస్తున్నాయి. మొత్తానికి చాలానే సవాళ్లు వైసీపీకి ఎదురుకానున్నాయన్న అంచనా ఉంది.

**అండ' కొండ కరిగిపోతే.. జగన్ ఏం చేస్తున్నారు :** రాజకీయాల్లో ఉన్నవారికి వివిధ వర్గాల అండ ఎంతైనా అవసరం. అదేసమయంలో వివిధ సామాజిక వర్గా ల వారి మద్దతు కూడా అంతే అవసరం. సో.. ఎక్కడా ఏ వర్గాన్నీ.. ఈ కులాన్నీ దూరం చేసుకునేందుకు నాయకులు సాహసించరు. 2019-24 మధ్య చంద్రబాబు చాలా వ్యూహాలతో ముందుకు సాగారు. అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. ఫలితంగా అప్రతిహత విజయం దక్కించుకున్నారు. ఇక, ఇప్పుడు పరిస్థితి చూస్తే.. వైసీపీ అధినేత జగన్‌కు అండ కరిగిపోతోందన్న చర్చ సాగుతోంది. 2019 ఎన్నికల్లో అన్ని వర్గాలు ఏకమై... జగన్‌ను గెలిపించాయి. అయితే.. అవే వర్గాలు ఇప్పుడు ఆయనను దూరం పెట్టాయి. రాష్ట్రంలో ఎన్నికలు జరిగి.. దాదాపు 10 మాసాలు అయిపోయినా.. ఆయా వర్గాలు ఇప్పటి కీ చేరువ కాలేదు. "జగన్ తీరు మారలేదు. ఆయన ఇంకా భ్రమల్లోనే ఉన్నాడు" అని కీలకమైన రెడ్డి సామాజిక వర్గం చెబుతున్నదంటే.. జగన్ పనితీరు.. ఆయన వ్యవహార శైలి వంటివి.. ఎలా ఉన్నాయో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తనను సపోర్టు చేసిన వారు.. తనకు మద్దతుగా అండగా నిలిచిన వారు.. ఇప్పుడు కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో జగన్ ఏం చేయాలి? ఎలా వ్యవహరించాలి? ఒకే కేసులో అరెస్టయి.. పలు పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న పోసాని కృష్ణ మురళి విషయంలో ప్రజల్లో సింపతీ నెలకొంటోంది. ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. ఆయన తన అనారోగ్యం కారణంగా.. ఇబ్బందులు పడుతున్నానంటూ.. కోర్టుల్లో చెబుతున్న కామెంట్లు వెలుగు చూస్తున్నాయి. దీనిపై అందరూ ఆలోచన చేస్తున్నారు. ఇలాంటి సమయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరుపై మండి పడుతున్నారు. రాజకీయాల్లో అరెస్టులు, జైళ్లు నాయకులకు, వారికి మద్దతు ఇచ్చే వారికి కొత్తకాకపోయినా.. వారిని కాపాడుకునే అధినేత కరువవడం మాత్రం మరింత ఇబ్బందిగా మారింది. పోసాని , బోరుగడ్డ అనిల్ వంటి వారు అరెస్టు అయినప్పుడు.. తూతూ మంత్రంగా జగన్ పరామర్శించారన్న వాదన వినిపిస్తోంది. అలా కాకుండా బలమైన ఉద్యమం చేపట్టి ఉంటే.. జగన్ కు మంచి మార్కులు పడి ఉండేవి. కానీ, ఆయన పెద్దగా పట్టించుకోకపోవడంతో ఆయా సామాజిక వర్గాల్లో మరింత చులకన అవుతున్నారన్న చర్చ సాగుతోంది.

## తెలంగాణలో టీడీఆర్ స్కాం

అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారని కేటీఆర్ వెల్లడించారు. 'బడ్జెట్ ప్రసంగంలో కేసీఆర్ పాల్గొంటారు. కానీ, కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో అబద్ధాలు, దూషణలు చేస్తూ ఉన్నారు. ఇలాంటి సభకు ఆయన రావాల్సిన అవసరం లేదు' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**ఫార్ములా ఈ-రేసు కేసు :** ఈనెల 16 తర్వాత ఫార్ములా ఈ-రేసు కేసులో తనను మళ్లీ విచారణకు పిలవనున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో తాను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## మాజీ వైసీపీ నేతలకు చుక్కలు

నుంచి ఆ వైపునకు సులువుగా దూకేసి అక్కడ ఏదో ఉద్ధరిద్దమానుకుంటే చివరికి మిగిలిందేమిటి అన్నదే ప్రశ్న. ఇదంతా ఎందుకు అంటే వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన మాజీ నేతల గురించే. ఏపీలో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు అయింది. అదే సమయంలో కూటమి అధికారంలోకి వచ్చింది. ఇంకేముంది కండువాలు సులువుగా మార్చేసి కొంతమంది ఆ వైపునకు వెళ్ళిపోయారు. అందులో ముందుగా చెప్పుకోవాల్సింది మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ గురించే. ఆయన రాజ్యసభ సభ్యత్వం ఈ ఏడాది జూన్ దాకా ఉంది. కానీ ఏడాది ముందే తన పదవిని వదిలేసుకున్నారు. పసుపు కండువా కప్పుకున్నారు. దానికి గానూ ఆయనకు దక్కిన హామీ ఏంటి అంటే ఏపీ మండలిలో ఎమ్మెల్సీ పదవి. అలా హామీ ఇచ్చి ఆయన నుంచి తీసుకున్న ఎంపీ సీటులో టీడీపీ నేత నెగ్గి పెద్దల సభకు వెళ్ళారు. కానీ మోపిదేవి మాత్రం ఇపుడు ఎమ్మెల్సీ రేసులో ఎక్కడా పేరు కూడా వినిపించకుండా వెనక్కివెళ్ళారు. దాంతో మోపిదేవి కాంగ్రెస్ నుంచి వైఎస్సార్ ఫ్యామిలీ పట్ల నిబద్ధత కనబరుస్తూ వచ్చారు ఇన్నేళ్ళూ టీడీపీతో రాజకీయ వైరాన్ని కనబరచారు. ఇపుడు ఆ శిబిరంలోకి వచ్చి ఏమి బావుకున్నారు అన్నది ఒక ప్రశ్నగా ఉంది. ఇక బీసీల నేతగా ఉన్న జంగా క్రిష్ణమూర్తి పదవీ కాలం ఈ నెల 30తో అయిపోయింది. ఆయన వైసీపీ నుంచి 2019లో నెగ్గారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ ఆయనకు పెద్దల సభలో అలా అకామిడేట్ చేశారు. పార్టీ గెలిచిన తరువాత కూడా ఆయనకు గౌరవం దక్కిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. తీరా 2024 ఎన్నికల ముందు ఆయన టీడీపీలోకి జంప్ అయ్యారు. ఇపుడు ఆయన పదవీకాలం ముగిసిన వేళ ఎంత ప్రయత్నించినా ఆయనకు కూడా ఎమ్మెల్సీ సీటు దక్కలేదు. దాంతో ఆయన వర్గం కూడా డీలా పడిపోయింది. మరో కీలక నేత జగన్ బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరారు. ఆయన ఏకంగా ఎమ్మెల్సీ అయి మంత్రి కూడా అవుతారు అని ఒక దశలో పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగింది. కానీ అయిదు ఎమ్మెల్సీ ఖాళీలు అలా భర్తీ అయిపోయాయి కానీ బాలినేని ఊసే లేదని అంటున్నారు. ఆయన ఎమ్మెల్సీ పదవి కోసం తాజాగా ఒంగోలు కార్పొరేషన్ మొత్తాన్ని జనసేనతో నింపేశారు. వైసీపీ నుంచి ఫిరాయింపులను ప్రోత్సహించి మరీ జనసేన అధినాయకత్వాన్ని మెప్పించారు. కానీ చివరికి ఆయనకూ నిరాశ తప్పలేదని అంటున్నారు. మళ్ళీ 2027 దాకా ఎమ్మెల్సీ ఖాళీలు అయితే లేవు. దాంతో అప్పటిదాకా నిరీక్షణ తప్పదు. ఇక అప్పటికి చూస్తే మరో రెండేళ్ళు మాత్రమే కూటమికి అధికారం ఉంటుంది. పైగా ఎన్నికల మూడ్ కూడా వచ్చేస్తుంది. ఆ సమయంలో అధికారం దక్కినా అది అంతగా సంతృప్తిని ఇవ్వదు. ఎన్నో ఒత్తిళ్ళు ఉంటాయి. ఇక చూసుకుంటే అప్పటి ఎంపికలు కూడా ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఉంటాయి. దాంతో మాజీ వైసీపీ నేతలకు ఎంతవరకూ న్యాయం జరుగుతుంది అన్నది కూడా చెప్పలేరని అంటున్నారు. అసలే కూటమి ప్రభుత్వం పదవులు వస్తే మూడు పార్టీలు పంచుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఈ సమయంలో వైసీపీ నుంచి వెళ్ళిన వారికి పదవులు రావడం అంటే కష్టమే అని అంటున్నారు. ఈ చిన్న లాజిక్ ని అర్థం చేసుకోకుండా జంప్ చేశారా అన్నదే చర్చగా ఉంది మరి.

### టెండర్ ప్రకటన
### గ్రామపంచాయతి కార్యాలయం, నడకుదురు

కరప మండలం నడకుదురు గ్రామపంచాయతి పరిధిలో 2025-26సం,,రం సంబందించి ఈ దిగువ ఉదహరించిన సేవలు మరియు సామాన్లు సప్లై చేయు నిమిత్తం ది: 28-3-2026 వ ఉ:11:00 గం.లకు నుండి మధ్యహనం 1:00 గం.లకు టెండర్లు స్వీకరించబడును అదే రోజు మధ్యహనం 3:00 గం.లకు హాజరు అయిన టెండర్ దారుల సమక్షములో టెండర్లు ఓపెన్ చేయబడును.

| వ.నెం. | వివరము | చెల్లించవలసిన దరవత్తు |
|---|---|---|
| 1 | పారిశుధ్య సామాగ్రి, సామాన్లు -1 | 200.00 |
| 2 | అవసరమగు మోటార్, పంప్ సెట్లు, పైపు లైన్లు సప్లై | 200.00 |
| 3 | స్టేషనరీ స -1 | 200.00 |
| 4 | అవసరమగు సేవలు( (పారిశుధ్య సేవలు) - 19 | 100.00 |
| 5 | ట్రాక్టర్ ఆయిల్ సప్లై -1 | 200.00 |
| 6 | ట్రాక్టర్ డ్రైవర్ సేవలు -3 | 100.00 |
| 7. | టాంక్ వాచర్ సేవలు-1 | 100.00 |
| 8. | వీధి లైట్లు విడి భాగములు సప్లై -1 | 200.00 |
| 9. | ఎలక్ట్రిషియన్ -1 | 100.00 |
| 10. | ప్లంబర్ -1 | 100.00 |
| 11. | ఎలక్ట్రిషియన్ సహాయకులు -1 | 100.00 |
| 12. | కంప్యూటర్ ఆపరేటర్ -1 | 100.00 |
| 13. | టెంపరరీ బిల్లు కలెక్టర్ -1 | 100.00 |
| 14. | ప్లాంట్ ఆపరేటర్లు -2 | 100.00 |
| 15. | అటెండర్స్-2 | 100.00 |

PS నోట్: వచ్చిన టెండర్ లలో తక్కువ టెండర్ దారులు, తక్కువ రేట్లున ఆమోదించుట గురించి పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లించబడును. సదరు టెండర్లు పంచాయతీ వారు తీర్మాణమునకు లోబడి ఆమోదించబడిను, టెండర్లు స్వీకరణ పంచాయతీ కార్యదర్శి లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్ స్వీకరించబడును.

**శ్రీమతి దేగల లలిత కుమారి,** నడకుదురు.

సం/- **శ్రీమతి వారిజ,** పంచాయతీ కార్యదర్శి, నడకుదురు.

## చొరవ చూపాలి

నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 40(కార్పొరేషన్‌లో 27, కలెక్టరేట్‌కు 13)కిపైగా సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ


సహా.. రాష్ట్ర ఆర్థిక బలోపేతానికి దోహదపడేలా ఈ వ్యాలీ నిర్మాణం సాగేలా చర్యలు చేపట్టాలని ఈ అత్యున్నత స్థాయి సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయాలని తీర్మానించింది. క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించే బాధ్యతలను కూడా ఈ టాస్క్‌ఫోర్సుకు అప్పగిస్తారు. టాస్క్‌ఫోర్సు నివేదిక ఆధారంగా కంప్యూటర్ రంగంలో విప్లవాత్మక మార్పులను వేగంగా తెస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ వ్యాలీపై తుది నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయించారు.

శరవేగంగా రాజధాని అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఐటీ వ్యాలీని ఏర్పాటుకు వీలుకలిగింది. ఇపుడు రాష్ట్ర రాజధాని అమరావతితో సహా.. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నంలోనూ ఐటీ పరిశ్రమను విస్తృత పరచాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. శరవేగంగా రాష్ట్ర రాజధాని నగరం అభివృద్ధి చెందేందుకు దోహదపడే క్వాంటమ్ వ్యాలీని అమరావతిలోనే ఏర్పాటు చేయడంపైనా సీఎం దృష్టి సారించారు. మరోవైపు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి అవసరమైన చర్యలు.. ఐటీ దిగ్గజ సంస్థల స్థాపనపైనా కసరత్తు చేస్తున్నారు. 1990 దశకంలో ఐటీ రంగం ఆవిర్భావం మొదలైంది. ఈ సమయంలో ఎల్ అండ్ టీ నిర్మించిన హైటెక్ సిటీ స్థాపనతో హైదరాబాద్ ప్రపంచానికి పరిచయమైంది. ఐటీ రంగంలో హైదరాబాద్ స్థావరంగా మారిపోయింది. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అమరావతిలోనూ హైదరాబాద్ తరహాలో ఐటీ వ్యాలీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. 2014-19 మధ్యకాలంలో ఐటీ పరిశ్రమను అమరావతికి రప్పించే ప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు కొనసాగుతుండగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటుతో పరిస్థితి తలకిందులైంది. ఐదేళ్ల పాటు అమరావతి అభివృద్ధి అటకెక్కింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో రాజధాని అమరావతి పనులు మొదలయ్యాయి. అమరావతిని అభివృద్ధి చేయాలంటే ఐటీ, జీనోమ్ వ్యాలీల తరహాలో.. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో కూడిన క్వాంటమ్ వ్యాలీ అవసరమని సీఎం చంద్రబాబు భావించారు. ఈ నేపథ్యంలోనే.. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుపై చంద్రబాబు కీలక భేటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, క్వాంటమ్ టెక్నాలజీ సెంటర్ డీఎస్‌టీ, హెడ్ డాక్టర్ జేవీవీ రెడ్డి, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కలిదిండి సత్యనారాయణ, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, ఐబీఎం రీసెర్చ్ ఇండియా డైరెక్టర్ అమిత్‌సింఘీ, ఐబీఎం ఇండియా క్వాంటమ్ లీడర్ వెంకట సుబ్రమణియన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా,నగర కాంగ్రెస్ పార్టీలో పదవుల నియామకం

### సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా పట్నాల శ్రీనివాసరావు




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ : సోమవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజమండ్రి నగర కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.టి.కె.విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో నగర కాంగ్రెస్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా,నగర. అనుబంధ విభాగాల కమిటి పదవులను టి.కే విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో ప్రకటించి వారిని అభినందించడం జరిగింది. రాజమండ్రి సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా పట్నాల శ్రీనివాస రావు,తూర్పు గోదావరి జిల్లా మైనారిటీ సెల్ ఛైర్మన్ జాలా నటరాజ్,నగర ఎస్సి సెల్ చైర్మన్ బత్తిన చంద్రరావు,సిటి మైనారిటీ సెల్ ఛైర్మన్ ఎమ్.డి. షేర్ సజ్ దార్ ఆలీ,తూర్పుగోదావరి జిల్లా మైనారిటీ లింగ్విస్టిక్ సెల్ ఛైర్మన్ కిషోర్ కుమార్ జైన్, బ్లాక్ 1 నగర అధ్యక్షులుగా బర్రె సుబ్రహ్మణ్యం నియమించారు.టీ కే మాట్లాడుతూ జిల్లా, నగర పరిధిలో పదవులు పొందిన వీరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి మీ కృషి చాలా అవసరమని, రాబోయే రోజుల్లో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్ షర్మిలను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, ఈ సందర్భంగా పదవులు పొందిన విరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ పదవిపై

# వర్మ కీలక వ్యాఖ్యలు

## కేడర్‌కు పిలుపు..!!



**కాకినాడ, పిఠాపురం విశ్వం వాయిస్ న్యూస్:** కూటమిలో ఎమ్మెల్యేల కేటాయింపు పూర్త యింది. అభ్యర్థులు ఖరారయ్యారు. ఎమ్మెల్సీల పైన ఆశలు పెట్టుకున్న సీనియర్లకు అవకాశం దక్కలేదు. బీజేపీ – జనసేనకు చెరో స్థానం కేటా యించగా టీడీపీకి మూడు స్థానాలు దక్కాయి. పవన్ కోసం పిఠాపురంలో సీటు త్యాగం చేసి.. ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించిన వర్మకు ఈ సారి ఎమ్మెల్సీ సీటు ఖాయమని భావించారు. ఈ సారి కూ డా అవకాశం దక్కలేదు. తనకు సీటు దక్కకపోవటం పైన వర్మ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. కేడర్ కు కీలక పిలుపునిచ్చారు. ఇప్పుడు వర్మ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

**ఎమ్మెల్సీ సీటుపై ఆశలు :** టీడీపీ సీనియర్ నేత పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తనకు ఎమ్మెల్సీ సీటు దక్కకపోవటం పైన స్పందించారు. ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్సీ సీటు విషయంలో వర్మ ఈ సారి భారీగా ఆశలు పెట్టుకున్నారు. కూటమిలో సీట్ల సర్దుబాటు.. కేటాయింపుల వేళ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు నేరుగా వర్మకు ఫోన్ చేసి ఈ సారి సీటు ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. మలి విడతలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే, వర్మకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వక పోవటం పైన ఆయన మద్దతు దారులు అసహనం వ్యక్తం చేసారు. దీంతో, వర్మ ఇప్పుడు తనకు సీటు రాని అంశం పైన స్పందించారు. తన వైఖరి పై క్లారిటీ ఇచ్చారు.

**వర్మ కీలక వ్యాఖ్యలు :** ముఖ్యమంత్రి చంద్రబాబు తో 23 ఏళ్లుగా తన రాజకీయ ప్రయాణం కొనసాగుతోందన్నారు. పదవి రానంత మాత్రాన బాధ పడనని.. తనకు న్యాయం చేయ డానికి చంద్రబాబు ఎప్పుడు ప్రయత్నిస్తా రని ఆశా భావం వ్యక్తం చేశారు. కొన్ని సమీకరణాల వలన ఈసారి పదవి ఇవ్వలేకపోయి వుండొచ్చు అంటూ చెప్పుకొచ్చారు. పిఠాపురం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తున్నాన ని.. ఈ అవకాశమే తనకు పెద్ద పదవని పేర్కొన్నారు. ఎన్ని కల సమయంలో కూటమి నిర్ణయానికి కట్టు బడి తనతో సహా తన భార్య పిల్లలు కష్టపడి పని చేశా మని వర్మ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి పూర్తిగా సహకారాన్ని అందిస్తామ న్నారు. కార్యకర్తలంతా సంయమనంతో పార్టీని ముందుకు నడిపించాలని వర్మ పిలుపునిచ్చారు.

**వర్మకు దక్కేదేంటి :** పవన్ ఎమ్మెల్యేగా గెలవటంలో వర్మ కీలకంగా వ్యవహరించారు. ఈ విషయాన్ని పవన్ స్వయంగా చెప్పుకొచ్చారు. పిఠాపురంలో కొద్ది రోజులుగా రాజకీయ లెక్కలు మారుతున్నాయి. నియోజకవర్గం లో వర్మకు ప్రాధాన్యత పైనా చర్చ జరుగుతోంది. ఇప్పుడు వర్మకు ఎమ్మెల్సీ వస్తే మరింత ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన మద్దతు దారులు భావించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ సీటు లేకపోవ టంతో తిరిగి 2027లో అవకాశం ఉంటుందనే అంచనాలు మొదలయ్యాయి. అయితే, వర్మకు ఈ లోగా రాష్ట్ర స్థాయిలో ఏదైనా పదవి ఇస్తారా అనే చర్చ కొనసాగుతోంది. ఈ నెల 14న పిఠాపురంలోనే జనసేన ప్లీనరీ జరగనుంది. ఈ వేదిక నుంచి పవన్ మరిన్ని కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. మరి.. వర్మకు పదవి విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## ఆవిర్భావ సభ అనంతరం ప్రాంగణం,

# పరిసరాలు శుభ్రం చేసే బాధ్యత తీసుకొంటున్నాము

**ఫ్లెక్సీలు, జెండాలు కూడా తొలగిస్తాము... సభా వేదిక నుంచి యువత, రైతు, మహిళ ప్రతినిధులకు మాట్లాడే అవకాశం**

**కాకినాడ కంట్రోల్ రూంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** 'పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా మార్చి14వ తేదీన జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో సభను నిర్వహిస్తున్నామ'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు మొద లయ్యే ఈ సభ దాదాపు ఐదు గంటలపాటు సాగుతుందని చెప్పారు. మన భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశామన్నారు. సభ పర్యవేక్షణ కోసం కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సోమవారం మీడియాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభకు ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారు. వారికి ఎటువంటి ఇక్కట్లు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా తిరుగు ప్రయాణంలో భోజనానికి ఇబ్బంది కలకుండా ముఖ్యమైన నాలుగు రహదారుల్లో భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నాం.

**యువతకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం :** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభలో యువతకు మాట్లాడే అవకాశం కల్పించాలని మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశిం చారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందిస్తు న్నాం. అదే విధంగా రైతు, మహిళ ప్రతినిధులు మాట్లా డతారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్ర మాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై మా నాయకులు మాట్లాడతారు. పవన్ పార్టీ భవిష్యత్తు కార్యా చరణ, అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేస్తారు.

**పారిశుధ్యం కోసం ప్రత్యేక కమిటీ :** సభ పూర్తయిన అనంతరం పరిసరాలను శుభ్రం చేయడానికి ప్రత్యేక కమిటీ నియమించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగం ఇది. ఈ మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 మంది స్థానిక నాయకులతో కమిటీని నియమించాం. ఈ కమిటీ సభ ముగిసిన అనంతరం సభాప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులు పర్య వేక్షిస్తుంది. మా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలే కాకుండా ఇతర పార్టీల జెండాలు కిందపడినా వాటిని జాగ్రత్తగా తొలగిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి ఆలోచన భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ ఇంతవరకు చేయలేదు. మా పార్టీ మూల సిద్ధాంతాల్లో పర్యావరణాన్ని పరిరక్షించే మూల సిద్ధాంతం ఉంది. దానిని డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ ఆదేశాల మేరకు ముందుకు తీసుకెళ్తాం

**తోపుడు బండ్ల వారికి ఉపాధి కల్పించేలా వినూత్న ప్రయత్నం :** వాతావరణంలో మార్పులు కనబడుతున్నాయి. ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని సభకు తరలివచ్చే కార్యకర్తల కోసం మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేస్తు న్నాం. వీటితో పాటు పుచ్చకాయ ముక్కలు ఉచితంగా అందిచేలా ప్రణాళిక చేస్తున్నాం.మన కార్యకర్తలకు ఎండ నుంచి ఉపశమనం కలింగించే విధంగా ఉచితంగా పుచ్చ కాయ ముక్కలు అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నాం. ఇందుకు కాకినాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే తోపుడు బండ్ల వారితో మాట్లాడుతున్నాం. వారికి అందుకయ్యే మొత్తాన్ని పార్టీ చెల్లిస్తుంది.

**75 సీసీ కెమెరాలతో నిఘా :** ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ ఈ సభకు హాజరవుతున్నం దును ఆయన భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ డిపార్టుమెంట్ తీసుకుంటుంది. పార్టీ పరంగా మేము కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇందుకోసం 75 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నాం. బందోబస్తు విషయంలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం. ఎస్విఎస్ఎన్ వర్మ చాలా సీనియర్ నాయకులు, కూటమి భాగస్వామి పక్షంగా పిఠాపురంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ఆయన కష్టపడ్డారు. జనసేన పార్టీ తరపున వర్మకి న్యాయం జరగాలని మేము కోరుకుంటున్నాం. అయితే పదవులు అనేవి వాళ్ల పార్టీ అంతర్గత విషయమ'న్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు శ్రీ పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేస్తున్న

# కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**44వ డివిజన్లో ఎన్‌టి ఆర్ రామారావు విగ్రహావిష్కరణ**

**మహిళలకు చీరలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాజమే దేవాల యం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. 44వ డివిజన్లో తెలుగు యువత నాయకులు వంజరపు శంకర్ నెలకొల్పిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు.మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడు అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. తెలుగువాడి సత్తా ప్రపంచానికి చాటిన మహా నాయకుడని పేర్కొన్నారు. రూ.2 కే కిలో బియ్యం, పేదలకు పెన్షన్లకు శ్రీకారం చుట్టారని, ఎన్టీఆర్ చూపిన బాటలో నడుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వాటిని కొనసాగిస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తోందని, దీపం పథకంలో మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, మే నెల నుంచి తల్లికి వందనం ద్వారా పిల్లలకు రూ.15 వేలు అందచేస్తారని చెప్పారు. రాజమండ్రిలో వైసీపీ నాయకుడు ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావిడిగా పట్టాలు ఇచ్చి మోసం చేశాడని విమర్శించారు. తాను మాత్రం త్వరలో కానవరంలోని స్థలంలో పదివేల పట్టాలకు చట్టబద్ధత కల్పించి ఇస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠ్యపుస్తకాలు మహిళలు మాత్రం ఇంటిపని, వంటపని చేస్తున్నట్లుగా ఉండే ఫోటోలే కాకుండా మగవారు కూడా ఆ పనులు చేస్తున్న ఫోటోలు ముద్రించేందుకు చర్యలు చేపట్టను న్నారని వివరించారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గం మహిళల స్వయం ఉపాధికి 801 కుట్టు మిషన్లు మంజూరయ్యాయని, ఐదేళ్ళలో 4,000 కుట్టు మిషన్లు మహిళలకు అందచేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, ఐదుగురు అవసరార్థులకు బియ్యం అందచేశారు. టీడీపీ నగర ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకిరామయ్య అధ్యక్షతన జరిగిన సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, క్లస్టర్ ఇన్చార్జి కంటిపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పాలవలస వీరభద్రం, జవ్వాది విజయలక్ష్మి, పాలవలస బ్రహ్మాజీ, టీడీపీ నాయకులు మళ్ళ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 కార్యక్రమం ద్వారా

# ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి

**సర్వే,గ్రామసభల విజయవంతం చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్ పి ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వా మ్యం (పి4)తో స్వర్ణ ఆంధ్ర ఏ 2047 దిశగా అడు గులు వేయడం లో రెండో విడత లో తూర్పుగోదావరి జిల్లాలో ప్రణాళికలను సిద్ధం చేశామని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం పీ–4 పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్, ఇతర అధికారు లతో కలిసి కలక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో వున్న 20% అత్యంత నిరుపేదల అభ్యునతికి పీ–4 మోడల్ ను అనుసరించడం వల్ల ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్నవ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్ట డం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్య సంప్రదింపు కాలపరిమితి మార్చి 9 వ తేది నుంచి 25 వ తేదీ వరకూ ప్రజలు వారి విలువైన అభిప్రాయాన్ని అందించడానికి ఇక్కడ స్కాన్ చేయండం https://swarnandhra.ap.gov.in/p4 ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

**ప్రణాళికా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం :** తూర్పు గోదావరి జిల్లా లో 2వ దశ కోసం గ్రామ వార్డు సచివాలయం పరిధిలో 2025 మార్చి 8 నుండి 18 మార్చి వరకు సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2వ దశ గ్రామసభల షెడ్యూల్ 21 మార్చి నుండి 24 మార్చి, 2025 వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే, ప్రజల అభిప్రాయ సేకరణ,గ్రామ సభల్లో ప్రతిపాదనలని అను సరించి మార్చి 27 నాటికి రాష్ట్ర స్థాయిలో డేటా ఖరారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆమేరకు జిల్లాలో చేపట్టవలసిన క్షేత్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమర్థవం తంగా పూర్తి చెయ్యాలని కలెక్టర్ కోరారు. ప్రజా భిప్రాయం ద్వారా, వారి ఆలోచన లని అనుసరించి రాష్ట్ర ముఖ్య మంత్రి మార్చి 30 న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగు తుందని పేర్కొన్నారు. అందువల్ల, 1వ దశ సర్వే మరియు 2వ దశల గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పి4 సర్వే ద్వారా సేకరించిన దిగువన 20% బిపిఎల్ డేటా ఆమోదం కోసం జిల్లా పంచాయతి అధికారి, ఎంపిడివో మరియు పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సభల నిర్వ హణకు అవసరమైన సూచనలను జారీ చేసినట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చంద్రరాముడు వీఆర్వో టి.సీతా రామమూర్తి, సిపిఓఎల్ అప్పలకొండ, డిపిఓ శాంతామణి, డి ఎల్ డి ఓ స్లివా రెడ్డీ, వీణాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు భూమి పట్టాలు ఇవ్వాలి

**భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన : ఏలేరు నిర్వాసిత గిరిజనులు డిమాండ్**



**రాజమహేంద్రవరం విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏలేరు ప్రాజెక్టు నిర్వాసిత గిరిజనులు ఆందోళన నిర్వ హించారు. సిపిఐ ( ఎం.ఎల్ )లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏనుగుపాటి అర్జున్ రావు, సిపిఐ( ఎంఎల్ ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, కామరాజుపేట పంచాయితీ, భూపతిపాలెం, పరిధిలో పోడు భూమిని గత 30 సంవత్సరాలు కాలంగా గిరిజనులు సాగు చేసుకుంటున్నారని వివరించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఏలేరు నిర్వాసితులు అయిన గిరిజనులు గోకవరం మండలం, మల్లవరం పంచాయితీ, కలిజోడపేట ఎస్.సి, ఎస్.టి లు మరియు జగ్గంపేట మండలం, గోవిందపురం ఎస్.టి కొండదొర కూలానికి చెందిన నిరుపేదలమని తెలిపారు. గోకవరం మండలం, భూపతిపాలెం రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి భూమిని గత 30 సంవత్సరాలగా తుప్పలు, మొదులు తీసివేసి య.0.50ట్లు చొప్పున 2 గ్రామాలలో ఉన్న ఎస్.సి, ఎస్.టి లు కలిపి 200 మంది సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నామని వివరించారు. .32, 36, 39/1, 40/1, 43/2, 52, 41, 42, 44, 45, 53/1, 60, 71, 5, 29, 48, 7, 62/3లలో మా సాగు ఉన్న భూమికి గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు హక్కులు కల్పించమని విన్నవించుకున్న సర్వే చేసి మాకు ఎటువంటి హక్కులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలేరు నిర్వాసితుల పై ప్రభుత్వ అధికారుల గాని, రాజకీయ నాయకులు గానీ, శ్రద్ధ లేకపోవడం వలన తమకు ఎటువంటి అధారాలు కల్పించ లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు రైతు భరోసా గానీ, ఇతర సంక్షేమ పథకాలు ఏమి అందడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు తమ సాంగులో ఉన్న భూమికి హక్కులు కల్పించి తమకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించలని డిమాండ్ చేశారు. సాగుచేస్తున్న భూములను అధికారులు, రాజకీయ నాయకులు తమను సాగు భూములు ఖాళీ చేయించాలని చూస్తున్నారని తెలిపారు . నిరుపేద గిరిజనులు సాగు చూస్తున్న భూములకు హక్కులు కల్పించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గత 30 సంవత్సరాలు కాలంగా రాజకీయ నాయకులు గిరిజనులకు భూమి పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో నాగులపల్లి అచ్చారావు,లిబరేషన్ జిల్లా నాయకులు జగ్గంపూడి రాజు, వీరభద్ర లోవరాజు,కాసరపు రాజేష్,నాయకులు గుర్రం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సోముకు రెండోసారి ఎమ్మెల్సీ

# అవకాశం పట్ల ఎస్సీ మోర్చా హర్షం

**ఎస్సీ మోర్చా దున్నా సుమన్ శుభాకాంక్షలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనస భ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్డీఏ కూటమి నుండి బీజేపీజాతీయ కార్యవర్గ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర పూర్వా ధ్యక్షులు సోము వీర్రాజు పేరును రెండవసారి ఎంపిక చేసినందుకు బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా నాయకుడు దున్న సుమన్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి బీజేపీ లో మాత్రమే సరైన గుర్తింపు వస్తుందనే దానికి ఇదే నిదర్శమని అన్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పని చేస్తున్న సోముకు మరోసారి ఎమ్మెల్సీ పదవి రావడంతో పార్టీ శ్రేణులు సంతోషంగా ఉన్నాయనిపేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ఇంకా సోము వీర్రాజు తనవంతు సహకారం అందిస్తారు నే ఆశాభావం వ్యక్తం చేశారు.సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ అవకాశం మరోసారి వచ్చినందుకు ఎస్సీ మోర్చా నాయకులు పల్లి ధర్మేష్ ప్రసాద్ కుమార్, బొంతు నిరంజన్ కూడా హర్షంవ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన

# పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్



**కాకినాడ, విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(పాడా) ప్రాజెక్టు డైరెక్టర్ గా నియమితులైన చైత్రవర్షిణీ సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాడా పరిధిలోని అంశాలు చర్చించారు. పిఠాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆమెకు సూచించారు. అదేవిధంగా కాకినాడ జిల్లా పర్యాటక శాఖ ఇన్చార్జి అధికారిగా చైత్రవర్షిణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.



## సోము వీర్రాజుని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అసెంబ్లీలో సోమవారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ఎమ్ ఎల్ సి నామినేషన్ వేసిన సందర్భంగా వారిని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం కొత్తపేట మండల బిజెపి అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్ బిజెపి నాయకులు గంద్రతు వీర గోవింద్ గోనుమడతల కనకరాజు పాన్నడ నారాయణరావు.



## బీద రవిచంద్రకు మంత్రి సుభాష్ అభినందనలు

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఖరారైన బీద రవిచంద్రకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు.ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడం మరియు ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారన్న మంత్రి సుభాష్.టీడీపీ అంటేనే బీసీ పక్షపాతి అని, ప్రాంతాలు,సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర బీసీల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.అయితే ఎమ్మెల్సీలుగా ఎంపిక అయిన కావలి గ్రీష్మ,బీద రవిచంద్ర,బీటీ నాయుడులకు మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు.







## రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అండ

**- రోడ్ ప్రమాద బాధితులకు రూ.1.10లక్షలు ఆర్థిక సహాయం - నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థికి లాప్టాప్**

**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవా గుణాన్ని కొనియాడుతున్న ప్రజలు**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజ వర్గంలో ఎవరికి కష్టం వచ్చినా మేము అండ గా ఉన్నామంటూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కొండంత అండగా ఉండి భరోసా కల్పిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక్కరికి వెంటనే గుర్తొచ్చే పేరు కూడా మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్నే అనడం అతిశక్తి కాదేమో,మంత్రి సుభాష్ ఉన్నత ఆశయంతో ఆయన తండ్రి సత్యం నిరుపేదలు, తల్లిదండ్రులులేని అభాగ్యులు, వికలాంగులు, వితంతువులు, నిరుద్యోగులును ఆదుకునే గొప్ప లక్ష్యంతో స్థాపించినదే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయాలను ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం నెరవేరుస్తున్నారు. రామచంద్రపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సోమవారం లాప్టాప్ ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రామచంద్రపురంకు చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి దొమ్మలపాటి అభిషేక్ ప్రీతమ్ కు రూ.90 వేలు విలువచేసే లాప్టాప్ ను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు. పేదరికంలో ఉన్న విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్టాప్ చాలా అవసరమని,ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో చాలా ఆత్మ సంతృప్తి ఉందన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతో నేటికీ భక్తుల అవస్థలు : సరిదిద్దటం కోసం ప్రత్యేక చర్యలు

**- ప్రతి భక్తునికీ సౌకర్యవంతంగా స్వామి వారి దర్శనం కల్పిస్తాం భక్తుల తాకిడి పెరగటం వల్లే కొన్ని ఇబ్బందులు**



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనంతరం అన్నప్రసాద భవనంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ మొన్న శనివారం నాడు స్వామివారిని దర్శించుకోవడం వచ్చే భక్తులు ఊహించిన దానికంటే ఎక్కువ తాకిడి పెరగటం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు దర్శనం కల్పించారని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం గత పాలకులు చేసిన నిర్లక్ష్యం నేటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తుచేశారు.వాటిని సరిదిద్దడం కోసమే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు.వాటివల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనానికి అవకాశం లభిస్తుందన్నారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.అలాగే మిగతా అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేసి వాటిని ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.కాలి నడకన వచ్చే భక్తులకు దారిలో మరుగుదొడ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు.అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న గ్రామస్తుల కొన్ని నివాస భవనాలను దేవస్థానం తీసుకుందని వాటిని ఖాళీ చేయిస్తున్నామని భవనాలను కూల్చివేస్తామని దాంతో భక్తుల ప్రదక్షిణలు మరింత సులభతరం అవుతున్నాయని అన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు పూర్తి స్థాయిలో అమలు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలి

**- విద్యా బాల మందిర్లో మహిళ దినోత్సవ వేడుకలు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో మహిళ దినోత్సవం పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలని చెప్పారు.మన ప్రపంచంలో స్త్రీ తన పాత్రను అనేక విధాలుగా పోషిస్తుందని తల్లిగా చెల్లిగా భార్యగా బిడ్డగా ఇలా ఎన్నో రకాలు పాత్రలు పోషిస్తున్నారు.అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు వారి చిత్రపటాలతో బహుమతులతో సత్కరించారు. ఉపాధ్యాయులు అంతా కలిసి కరస్పాండెంట్ అనురాధ ని సర్పంచ్ ని బహుమతులతో సత్కరించారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కట్టుగ గ్రామానికి చెందిన బార్య భర్తలు వందే విజయకుమారి. వందే రమేష్ బాబు ఇద్దరు కలిసి అమలాపురం నందు చదువు తున్న తన కుమార్తెను చూసి తిరిగి తన స్వగ్రామం వెళుతుండగా మార్గమధ్యంలో ఉబలంక వినాయకుని గుడి వద్దకు వచ్చేసరికి. వెనుక వస్తున్న ఎపి 39 టివై 3332 నంబరు గల లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుచు వీరు ప్రయాణము చేస్తున్న ఏపీ 39 డియు 9426 పల్సర్ మోటార్ సైకిల్ను డికొనగా బార్య భర్తలు ఇద్దరూ రోడ్డుపై పడిపోగా బార్యపై నుండి లారి వెళ్లిపోగా వందే విజయకుమారి (40) అక్కడికక్కడే చనిపోయినట్లు. భర్త వందే రమేష్బాబు ఇచ్చిన రిపోర్ట్పై రావులపాలెం ఎస్ఐ నాయుడు రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పి -4 సర్వే వేగవంతం చేయండి

**- ఎంపిడిఓ కృష్ణ మోహన్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన పి -4 సర్వే ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం నుండి ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పలు గ్రామాల్లో పర్యటించి పి -4 సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సిబ్బందికి సర్వే పై సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సర్వే లో మండలంలో 19560 కుటుంబాల వివరాలు నమోదు ఈ నెల 18 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నందున సచివాలయం సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా సెక్రటరీలు వారికి అన్నివిధాలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సిబ్బంది అర్జున్,శైలజ సుబ్రహ్మణ్యం , లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయిపూలేకు భారతరత్న ఇవ్వాలి

**- యాట్ల డిమాండ్**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత జాతి చరిత్రలో స్త్రీవాద కలికితురాయి, అంటరాని కులాలను, మహిళలను అతి దుర్మార్గంగా హింసించిన ఆనాటి గంజాయి వనంలాంటి సమాజంలో మహిళా రక్షణకు,వారి అభ్యుదయానికి తులసి మొక్కలా ఉదయించిన మహోన్నత వ్యక్తి సావిత్రీబాయిపూలే అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రీ బాయి పూలే 128 వర్ధంతి సంధర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలుకు ప్రజా సంఘాలు నాయకులు కొల్లపు కామేశ్వరరావు, పడిదడకల బీమ శంకరం, గారోజు సూరి బాబు, వేమవరపు రాంబాబు, పోతాబత్తుల విజయ్ కుమార్, గంపల సోమరాజు పూలమాలలు వేసి నివాళులలు అర్పించారు. అటువంటి సమాజ స్త్రీకి కేంద్ర ప్రభుత్వం తక్షణం అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం భారతరత్న ఇవ్వాలని ప్లకార్డులతో నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టగల్ల భీమ శంకరం, సూదంశెట్టి గంగాధర్, బిళ్ళకుర్తి స్వామి, మేడిశెట్టి శ్రీనివాస్, షేక్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు, పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలు ప్రారంభించారు

**- జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారని అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అన్నారు.మీడియాకు తెలియజేసారు చేశారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగు దేశం అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కిందని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించారని అన్నారు. వ్యవసాయ ఆధారిత,తయారీ యూనిట్లు,సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారని చెప్పారు. నేరాలను అరికట్టడం, తక్షణ సాయం అందించడంతో పాటు వారికి రక్షణ కవచంలా శక్తి బృందాలు ఉంటాయనీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారన్నారు.ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు మిషన్లు పంపిణీ చేస్తామన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన అన్నదానం కోసం పునఃప్రారంభించిన భవనాన్ని మరియు తాత్కాలిక అన్నదాన భవనంలో నిర్మించిన ఫ్లోరింగ్ ను అలాగే అదనపు గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

**చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్ల కోసం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సత్యానంద రావు పరిశీలించారు. అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, ఏపుగంటి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోము వీర్రాజుని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికచేయడం పట్ల హర్షం

**- గండ్రోతు వీరగోవిందరావు గోనె మడతల కనకరాజు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమువీర్రాజుని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు గండ్రోతు. గోనెమడతల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులైన సోము వీర్రాజుని బీజేపీ జాతీయ అధిష్టానం ప్రకటించడంతో భాజపా శ్రేణులు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో 45 సంవత్సరాలు పైగా పార్టీకి ఎనలేని సేవల్ని అందించిన ప్రజా సేవకులు సోమును శాసనమండలికి ఎంపిక చేయడంపట్ల సీనియర్ నాయకులు.బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి గోనెమడతల కనకరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు బీజేపీ కోసం పాటుపడిన కార్యకర్తలకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని అందుకు ఇదే నిదర్శనమన్నారు సామాన్య రైతు కుటుంబలో పుట్టిన ఉభయ గోదావరి జిల్లాల ముద్దు బిడ్డ సోము గతంలో శాసనమండలి సభ్యులుగా ఏపీ బీజేపీ అధ్యక్షులుగా పార్టీకి ప్రజలకు అనేక సేవల్ని అందించి సామాన్య కార్యకర్తగా ఎదిగి నవైనం అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు నామినేషన్ దాఖలాలు చేయనున్న వీర్రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన అనుభవమైన నాయకత్వం రాష్ట్ర దేశ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

## ఎమ్.ఎల్.సి.కుడిపూడికి పుట్టినరోజు శుభాకాంక్షలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణకు ఆయన కార్యాలయంలో సోమవారం పుట్టినరోజు వేడుకలును ఆయన అభిమానులు వైసిపి నాయకుల నడుమ ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు అధ్యక్షులు పిల్లి సుబ్రమణ్యం. నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు. మట్టపర్తి నాగేంద్ర. కుడిపూడి త్రినాధరావు. వాసర్ల సుబ్బారావు. చిట్టూరి పెద బాబు. కట్టొజు సన్నయ్య దాసు. దండుమేను రూపేష్. గుత్తుల సుబ్రహ్మణ్యం. కుడిపూడి వెంకటేష్. ఆశెట్టి ఆదిబాబు. జంగా అబ్బాయి వేకన్న. సివి రామన్ స్కూల్ కరస్పాండెంట్ రవణ వేణుగోపాలరావు. అడపా శ్రీను. చొల్లంగి రాధాకృష్ణ. బొక్క రామకృష్ణ. దూనబోయిన సింహాచలం. గాబ్రీయల్ ఇళ్ల భక్త వత్సలం. గుత్తుల ధర్మ. బత్తిన ప్రసాద్. చప్పిడి వెంకటేశ్వర రావు. వాసంశెట్టి శ్రీనివాస్. విత్తనాల మూర్తి. పాలూరి వెంకట్. చిక్కం కిట్టు. తదితరులు పాల్గొన్నారు

## మారెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరుపుకొండి**

**- సిఐ పి దొర రాజు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం వెంటూరులో ఈనెల 12వ తారీకున బుధవారం జరగ బోవు మారెమ్మ తల్లి అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా తీసుకోబోవు పలు జాగ్రత్తలను గుడి కమిటీ సభ్యులతో మండపేట రూరల్ సీఐ పీ దొరరాజు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిఐ.దొరరాజు మాట్లా డుతూ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జాతరలో అశ్లీలను నృత్యాలు, ఆసభ్య కార్యక్రమాలు లేకుండా జాతరను సాంప్రదాయ బద్ధంగా జరపాలని కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయవరం ఎస్సై డి సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది, గుడి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## విజన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎం వి ఎస్ ఎల్ ప్రసూన మాట్లాడుతూ ఒకరికి సేవ చేయడం లేదా సహకరించడంలో ఉన్న సంతృప్తి కంటే ఎనలేనిది ఏదీ లేదని అన్నారు. దాన గుణమే శాశ్వతమని భగవంతునికి కూడా ఇష్టమైన కార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, అడబాల రత్న ప్రసాద్, ఉంగరాల వెంకటేశ్వరరావు ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు ,యస్ .శ్రీ నగేష్, జి. కృష్ణమోహన్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థ, అస్పృశ్యత, మహిళల సకల హక్కుల సాధన సామాజిక బాధ్యతగా ఆమె పోరాటం చేశారన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని 1897 మార్చి 10న ఆమె కాలం చేశారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, ఎమ్మెస్ మూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# పీజీఆర్ఎస్‌కు 594 అర్జీలు

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ పాడా పి.డి శ్రీధర్, కేఎస్ ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. అర్జీల వివరాలు ఎప్పటిక ప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిప తులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను అదుపు చేసేందుకు మూడో కన్ను గాలిలోకి ఎగురవేసిన, ఎస్పీ, కలెక్టర్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** వేగంగా మారుతున్న కాలంతోపాటు కాకినాడ జిల్లా పోలీస్ సూపర్డెంట్ జి బిందు మాధవ్, జిల్లా మెజిస్ట్రేట్ షణ్మోహన్ తో కలిసి కాకినాడ జిల్లాకు 13 డ్రోన్లు కొనుగోలు చేసి సోమవారం తర్ఫీదు పొందిన పోలీసులతో ప్రయోగించారు , ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , కలెక్టర్, మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు నేరాలను అదుపు చేసేందుకు సాంకేతికతను ఉపయోగించుకుని నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా ఈ డ్రోన్లు ఉపయోగపడతాయని మొదటి విడతలో భాగంగా 13 డ్రోన్లను అన్ని స్టేషన్లకు ఇచ్చామని రానున్న కాలంలో మరిన్ని డ్రోన్లు కొనుగోలు చేసి నేరాలను అదుపు చేసేందుకు ఉపయోగించి నేరం చేయాలన్న ఆలోచన కూడా లేకుండా చేస్తామని అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కాలేజీలు వద్ద రేష్ డ్రైవింగ్ చేసిన ఈ డ్రోన్లతో కనిపెట్టి వారిపై కేసులు పెడతామని అన్నారు అనంతరం ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్కు ఒక డ్రోన్ చొప్పున వారికి అప్పగించారు.

## రాయచోటి ఘటనలో బాధ్యులను శిక్షించాలి : విహెచ్పి,హిందూ సంఘాలు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో మార్చి 4వ తేదీన వీరభద్రస్వామి ఉత్సవ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని వీహెచ్పి,ఆర్ఎస్సెస్ డిమాండ్ చేశాయి. స్థానిక బాలాజీ చెరువు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది.జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కి వినతిపత్రం అందజేశారు. ఆర్.ఎస్.ఎస్.ప్రాంత సేవాప్రముఖ్ కేశవయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో వీర భద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవంలో మార్చ్ 4 వతేదీన హిందువులపై ముస్లిం ల దాడి చేస్తే పోలీసులు హిందువులను దోషులుగా చిత్రీకరించి కేసులు బనాయించి లాఠీ ఛార్జ్ చేయడం అమానుషమన్నారు. బి.జే.పి.జిల్లా అధ్యక్షులు బీక్కిన విశ్వేశ్వర రావు మాట్లాడుతూ హిందువులపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండించారు .విశ్వహిందూ పరిషత్ ప్రాంత దర్మాచార్య ప్రముఖ్ శ్రీ బిక్కిన రాజు మాట్లాడుతూ పోలీసులు పక్షపాత వైఖరితో హిందువులపై కేసులు బనాయించడం పెడన,వి.కోట గ్రామాలలో కూడా హిందువులపై అక్రమ కేసులు బనాయించి మానసిక అశాంతిని కల్గించడం క్షమించరాని తప్పు అన్నారు.దోషులను శిక్షించి నిర్దోషులని విడిచిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఎస్.ఎస్.నగర సంఘ్ చాలక్ ఆదిత్య శర్మ, బిజెపి మాలకొండయ్య,పైడ కృష్ణ మోహన్, గట్టి సత్య నారాయణ, తుమ్మలపద్మజ, మాట్లాడారు.గిసాల శ్రీనివాసరావు, చొడిశెట్టి రమేష్ బాబు, పైడ రవీంద్ర, వెంకట్ కే.అప్పాజీ, చెక్క రమేష్, గూటూరు పద్మ,కమల, ఉమామహేశ్వరి,వి. హెచ్.పి కార్యకర్తలు , వివిధ క్షేత్రాల కార్యకర్తలు జిల్లా లోని వివిధ హిందూసంఘాల ప్రతినిధులు, హిందువులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితులు అరెస్టు

**- ఆరున్నర లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 78 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హీరో సిడి డీలక్స్ మోటార్ సైకిల్తో పాటు సుమారు ఆరున్నర లక్షలు విలువ చేసే చోరీ సొత్తును కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి సంబంధించిన ఘటనపై కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. వీరిని కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బంగారు గొలుసు దొంగతనాలు, మెడలో బంగారు గొలుసులను దొంగిలించే వారిని పట్టుకునే చర్యలో భాగంగా చేస్తున్న తనిఖీల్లో సోమవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న ముసలమ్మ తల్లి గుడికి సమీపంలో ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు వారి సిబ్బంది సహకారంతో వీరిని పట్టుకున్నామన్నారు. నిందితులు గంపల సతీష్, పట్టెం వరప్రసాద్లను కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు డిఎస్పి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, కాకినాడ క్రైమ్ సీఐ వి కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, ఏఎస్ఐలు గోవిందు, పుల్లయ్య, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యం పదిలం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** వయసుతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన శరీరం ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆయుష్ కూడా పెరుగుతుందని ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ సలాది సూర్యకిరణ్ పేర్కొన్నారు. సోమవారం బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వ్యాయామం చేయడం వలన కండరాలు గట్టి పడటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సైకలింగ్, ఈత, వాకింగ్ ఇలా ఏ వ్యాయామం చేసిన ప్రయోజనం ఉంటుంద న్నారు. సాధ్యమైనంతవరకు జీవితాంతం శారీరక శ్రమ చేయాలని అదేవిధంగా పోషక విలువలు గల ఆహార పదార్థాల ను తీసుకోవాలని అన్నారు. మానవ శరీర నిర్మాణంలో ఎముకలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అవి మెత్తబడితే అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాల్షియం కోసం పాలు, పెరుగు, ఫలాలు, బెల్లం నువ్వులు ఉండలు వంటివి తీసుకోవాలని డాక్టర్ సలాది తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కోశాధికారి పివి రాఘవరావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే పి4 లక్ష్యం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు పేదలకు చేయూతనివ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ విధానాన్ని అమలు పరచను0 దని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా పి4 విధానం దోహద పడనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు ,ఎమ్మెస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామి కూలీల వేతనాలు తక్షణమే చెల్లించాలి

**- ఎండలు భగ భగ - మజ్జిగ, మంచినీరు లేక కూలీలు విలవిల - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ జాతీయ ఉపాధి పను అరకొరగా కల్పిస్తున్నారని చేసిన పనులకు జనవరి నెల నుండి వేతనాలు చెల్లించలేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. సోమవారం ఉదయం కాకినాడ రూరల్ తమ్మవరం, పండూరు పిఠాపురం మండ లం నవ కొండవరం ఉపాధిహామి పనులు పరిశీలన కార్యక్రమం చేబట్టి ఉపాది హామీ కూలీలు సమస్యలు తెలుసుకుని వారి కూలీలు ఆవేదనను మధు మీడియాతో మాట్లాడారు. నిత్యావసరవస్తువుల ధరలు కూలీలు కొనుక్కుతినే పరిస్థితిలో లేవని దానికి తోడుగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించి పోతేఉపాదిహామీ కూలీలు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం ఉన్న నియోజక వర్గమని చూడకుండా అధికారులు ఉపాధి కూలీలు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పని ముట్లు మజ్జిగ మంచినీరు బరకాలతోనీడ సౌకర్యం ఇలాంటివి ఏమీ లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమని వృద్ధులకి వికలాంగులకి పనిలేదని వీరికి పనికల్పించమంటేబెదిరింపు చర్యలు చేస్తున్నారని ఆయన అన్నారు 600రూపాయలువేతనం 200రోజులుపనిదినాలుకల్పించితక్షణమే ఉన్నత అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధ్యక్షులు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాక రామకృష్ణ వాసంశెట్టి బాబురావు వాసించేటి మని చీకట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా

**- ఎన్నికల ముందు హామీలు, ఎన్నికల తర్వాత అరెస్టులా అని నినాదాలు**
**- చట్ట ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్**




**కాకినాడ కలక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను తుని, సామర్లకోట ప్రాంతాలలో పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కచేరిపేట సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ కలెక్టరేట్ కి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, శంఖవరం రాజేశ్వరి, పిఠాపురం గంగాభవాని మాట్లాడుతూ, చారిత్రక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని అంగన్వాడీలు తప్పుపట్టారు. బ్రతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుంటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్ లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర కో కన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడీలు సత్యవతి, వీరవేణి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంత చెరువు పార్కులో సౌకర్యాలు కల్పించాలి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సంత చెరువు పార్కులో సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేతలు కోరారు. ఈమెరకు కమిషనర్ భావన కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాకినాడ పూర్వపు పెద్దలు చుట్టుపక్కల ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంత చెరువు కట్టించినారు . తరువాత ప్రజా సంక్షేమం కొరకు పార్కు కింద అభివృద్ధి చేశారు అది ఎంతో ఉపయోగకరంగా ఉంది. 27వ వార్డు నుండి 37 వ వార్డు వరకు ప్రజలు అందరూ ఆరోగ్యమే మహాభాగ్యం అని సంత చెరువు పార్కు కు వాకింగ్ చేయుటకు వస్తున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ అయినప్పటికీ తగినంతగా పార్క్ అభివృద్ధి చెందలేదు.ఈ మధ్యకాలంలో పార్కులో మరమ్మత్తులు చేయకపోవటం వల్ల వాకింగ్ చేయుటకు ట్రాక్ పాడైనది మహిళలు వృద్ధులు పిల్లలు వాకింగ్ ట్రాక్ సమాంతరంగా లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. కమిషనర్ ఒక్కసారి పార్కు సందర్శించి సరియైన పరిష్కార మార్గాలు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ సిటీ కన్వీనర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, డాక్టర్ వి వెంకటేశ్వరరావు, చెక్క రమేష్, చెల్లూరి సత్యనారాయణ, గ్రంధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాదరక్షలు పంపిణీ



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఎం. అరవింద జ్ఞాపకార్థం ఆమె భర్త ఎమ్మెస్ మూర్తి సౌజన్యంతో వృద్ధులకు పాదరక్షలు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులకు పాదరక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు ,నిమ్మకాయల వెంకటేశ్వరరావు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం చేసిన రోటరీ క్లబ్ రివర్ సిటీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆ కుటుంబాన్ని కష్టాలు కమ్మేసాయి.తండ్రి అనారోగ్యంతో మరణించడం.తల్లి అనారోగ్యం పాలు అవడం. ఆ కుటుంబం రోజు గడవడమే ఇబ్బందిగా ఉన్న పరిస్థితుల్లో ఆ పిల్లాడికి చదువుకు ఫీజు కట్టేదుకు మేమున్నామంటూ ముందుకు వచ్చారు రోటరీ క్లబ్ రివర్సిటీ అధ్యక్షులు నాలం నరసింహారావు, మున్సిపల్ కాలనీకి చెందిన ధూళిపూడి నాగదేవాన్స్, హెూలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఫీజు కట్టకపోవడంతో ఆ విషయం నరసింహారావు దృష్టికి రాగా ఆ ఫీజులు చెల్లించడానికి హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుల సౌజన్యంతో ఆ విద్యార్థికి ఫీజును స్కూలుకు వెళ్లి అందించారు. స్కూల్ యాజమాన్యం ఆ విద్యార్థి తల్లి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు, జనసేన నాయకురాలు అలివేలు, హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ అనూప్ కుమార్ ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం నిర్మించి తొమ్మిది యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదానం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం రవీంద్ర కాలనీలో దివ్య స్వరూపుడు సిద్ధప్ప నాన్న వారి దివ్య ఆశీస్సులతో శ్రీ కోదండ రామాలయం నిర్మించి తొమ్మిది సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.
ఈ అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు జరిగాయి.





మంగళవారం 11/మార్చి/2025
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఘనంగా ప్రారంభమైన
# కోరుకొండ నరసన్న దివ్య కళ్యాణోత్సవాలు

### - వైభవోపేతంగా నరసన్న రథోత్సవం







**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవాలు ఆదివారం సాయంత్రం అంకురార్పణతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ వంశపారంపర్యా ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు ఆధ్వర్యంలో వేద పండితులు పవన్ కుమార్ సారథ్యంలో పుట్టమన్ను తెచ్చి అంకురార్పణ, ధ్వజారోహణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి పాపనాసినిలో స్నానాలు ఆచరించి, పొన్నచెట్టు వద్ద మహిళలు పెద్ద ఎత్తున దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. నరసన్న నామస్మరణలతో నరసన్న కొండెక్కి, స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం 1-56 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అశేష భక్తుల నరసన్న నామస్మరణలతో రథోత్సవాన్ని వైభవంగా ప్రారంభించారు. చిన్నారుల కోలాటం, శక్తి వేషాలు, నరసన్న మాలధారణ భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసన్న కళ్యాణోత్సవం సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తదితరులు కొండపైకి ఎక్కి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వ్యాపారసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నరసన్న భక్తులకు పులిహెూర, చక్రపొంగలి, బెల్లం పానకం, మజ్జిగ, మంచినీరు స్వచ్ఛందంగా అందజేశారు. రాత్రి పదిగంటలకు శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహెూత్సవం 150మంది దంపతులచే వేదపండిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ నాయక్, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బిజెపి నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, పెందుర్తి అభిరామ్, అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు, పెరవలి,పెద్దింటి వేద పండితులు, సంతోష్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి
# కంబాల లక్ష రూపాయలు విరాళం

### -ఆలయకమిటీ ఆధ్వర్యంలో కంబాలకు సత్కారం





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. కంబాల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, హిందూ ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో ఆలయాలఅభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు అందించానన్నారు. మూడు నియోజక వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తాను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కంబాలకు పూల మాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరించి, వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం అసెంబ్లీ కో- కన్వీనర్ గణపతి, మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, ఉపాధ్యక్షులు నిమ్మల ప్రభుజీ,తెల్ల మేకల బిందుశేఖర్, బొరుసు వెంకటేష్,అర్జీ వీరబాబు, సుంకర అశోక్, పచ్చారి నరసింహమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు చెయ్యాలి

### - సబ్ కలెక్టర్ కల్పశ్రీ కి వినతిపత్రం అందజేసిన ఆదివాసీ జేఏసీ నాయకులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చెయ్యాలి అని సబ్ కలెక్టర్ కల్పశ్రీ కి వినతి పత్రాన్ని ఆదివాసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ నందు సబ్ కలెక్టర్ కల్పశ్రీకి ఈ కింది సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, జీడిపిక్కలను రైతు సేవ కేంద్రాల (రైతు భరోసా) ద్వారా కొనుగోలు చేయాలని,ఆదివాసి రైతులు పండించిన జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని,ఆశ్రం పాఠశాలలో హాస్టల్స్ లో ఏఎన్ఎం పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని,దేవారం గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు టైమింగ్స్ మార్పు చేయాలని,చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికలపాడు గ్రామంలో సురక్షిత మంచినీటి ఆరో ప్లాంట్ మంజూరు చేయాలని, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికలపాడు గ్రామస్తులకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని,పోతవరం గ్రామం నుండి చిన్నారి గండి గ్రామం వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, దేవారం గ్రామ పంచాయతీలోను,ఇందుకూరు గ్రామపంచాయతీలోను, చొప్పకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి బిల్డింగులు తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగులు మంజూరు చేయాలని,ఆదివాసి నిరుద్యోగులకు రంపచోడవరం కేంద్రంగా ఉచిత సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలకు హాస్టల్స్ కు సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని, దేవీపట్నం పి. హెచ్.సి లకు తక్షణమే అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేసేమన్నారు. ఈ సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వీర వెంకట సత్యనారాయణ దొర,ఆదివాసి జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభకృష్ణ దొర,ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న కళాకేంద్రంలో ఎడ్యు సమ్మిట్

**శాస్త్ర,సాంకేతిక నిపుణులు,**
**జాతీయ విద్యా సంస్థల ప్రతినిధులు హాజరు**
**కెరీర్ కోర్సులు, స్కాలర్ షిప్స్ పై అవగాహన**
**ఎడ్యుకేటర్స్ ఇన్నోవేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కుమార్ రాందేవ్ వెల్లడి..**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
విద్యకు సంబంధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 14వ తేదీన స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఎడ్యు సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కుమార్ రాందేవ్ వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఉన్న విద్యా వైజ్ఞానిక నిపుణులను ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను కూడా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా రంగాల్లో రాణిస్తున్న నిపుణులు మరియు విద్యావంతుల మధ్య పరిచయం కల్పించడం,వారిని ఒక చోట చేర్చడం, వారిద్వారా విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయించడం కోసం తమ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా ఏప్రిల్ 14వ తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇది రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నా మన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేదని చెప్పారు. ఇంటర్మీడియట్లో ఏ ఏ కోర్సులు చదివితే ప్రయోజనం ఉంటుందనే విషయం పై 8,9,10, ఇంటర్మీడియట్ తరగతులు చదివే విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని రామ్ కుమార్ రాందేవ్ చెప్పారు.డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేయాలి, తదుపరి ఉద్యోగ అవకాశాలు, తర్వాత విద్యను ఎలా కొనసాగించాలి, స్కాలర్ షిప్ ఇచ్చే విద్యాసంస్థలు, ఇలా అన్ని విషయాలపై అవగాహన కల్పించడం, ఆర్టిఫీ షియల్ ఇంటిలిజెన్స్,ఇతర సాంకేతిక అంశాల్లో అవకా శాలు గురించి వివరించడం విద్యావకాశాలు, ఉద్యో గావ కాశాలు మేళవించి ఏ ఏ కోర్సులు అందుబాటు లో ఉన్నాయి వంటి విశ్యాలను వివరించడంతోపాటు సందేహాల నివృత్తి కూడా ఉంటుందని చెప్పారు.నూటికి నూరుశాతం స్కాలర్ షిప్స్ ఇచ్చే సంస్థలు ఉన్నప్పటికీ వాటి గురించి అవగాహన లేకపోవడం వలన ఉపయోగించు కోలేని పరిస్థితి ఏర్పడింద న్నారు.డిగ్రీ,తదుపరి చదువుల కోసం వేరే ప్రాంతాలకు 10వేల మంది విద్యార్థులు వెళుతున్నట్లు గణాంకాలు ఉన్నాయని,దీని బట్టి ఒక్కొక్క విద్యార్థికి సగటున లక్ష రూపాయల చొప్పున 100కోట్ల రూపాయలు తరలిపోతున్నాయని రామ్ కుమార్ రామ్ దేవ్ చెప్పారు. అందుకే అన్ని రకాల విద్యా సంస్థలను ఆహ్వానించి,ఇక్కడే బ్రాంచీలు పెట్టె విధంగా ఇక్కడే అడ్మిషన్స్ జరిపేలా చూడాలని సంకల్పించి ఎడ్యు సమ్మిట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐ ఐ టి,ఇంజనీరింగ్ చేస్తేనే ఉపాధి కల్గుతుందని, ఎక్కువ డబ్బులు వస్తాయని చాలామంది భావించి ఆదిశగానే వెళుతున్నారని రామ్ కుమార్ రామ్ దేవ్ చెబుతూ,అయితే డిగ్రీ చదివినవాళ్లు కూడా ఎక్కువ వేతనం పొందే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు,విద్యపై మక్కువ గమనించి ఎడ్యుకేషన్ హబ్ రాజమండ్రిని మార్చడానికి ఈ సమ్మిట్ దోహదం చేస్తుందని ఆయన చెప్పారు.ప్రతీ గంట నుంచి రెండు గంటల పాటు ఒక్కో రంగ నిపుణులతో వెయ్యిమందికి వరుకు అవగాహన కల్పిస్తూ , ఆరోజు మొత్తం ఐదారువేలమంది కి అవగాహన కల్పించాలని భావిస్తున్నట్లు ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని రాజమండ్రి, పరిసర గ్రామాల్లోని విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించు కోవాలని ఆయన కోరారు. లెర్నింగ్ స్వార్ల్ డైరెక్టర్ సత్యకృష్ణ,లెట్ ఎడ్యుకేట్ కన్సల్టెన్సీ డైరెక్టర్ తేజ,అలేఖ్య సమావేశంలో పాల్గొన్నారు.

# రాయచోటి ఘటనలో ఎస్.ఐ ని సస్పెండ్ చేయాలి

**హిందువులపై అక్రమంగా పెట్టిన కేసులు ఉపసంహించాలి**
**ఉత్సవంపై దాడిచేసిన వారిని గుర్తించి చర్యలు చేపట్టాలి**
**విహెచ్ పి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేత**



**రాజమహేంద్రవరంరూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా రాయచోటి సంఘటనలో స్థానిక ఎస్.ఐ తప్పుడు కేసులు బనాయించడం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ పేర్కొంది.ఎస్ ఐ సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం దారుణమని పేర్కొంది.బాధిత హిందువులపై హిందూ సంస్థలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించు కోవాలని, తప్పుడు కేసులు పెట్టిన ఎస్ ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని,ఉత్సవంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఈమేరకు సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి,ని, ఉప ముఖ్యమంత్రిని ఉద్దేశించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేసింది. తొలుత స్థానిక కోటిపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి కలెక్టరు కార్యాలయానికి చేరుకున్నారు. రాధామనోహర్ దాస్ స్వామిజి , విశ్వహిందూ పరిషత్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తి గోవిందరెడ్డి,కార్యవర్గ సభ్యులు గనిరాజు,అనంత్, గీత, వెంకట్ ,ప్రదీప్,వర్మ,విశ్వహిందూ పరిషత్ కొవ్వూరు జిల్లా కార్యదర్శి గంగాధరం,రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ విభాగ్ సహకార్యవాహ కామవరపు మోహన్ కృష్ణ,విభాగ్ కార్యకారిణి సభ్యులు వాడ్రేవు మాణిక్యాల రావు, సమరతసేవ ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ కర్రి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.దాదాపు 300 మంది హాజరయ్యారు. రాయచోటిలో మార్చి 4వ తేదీన జరిగిన వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా ముస్లింలు హిందువులపై దాడి చేశారని,ఈ దాడిని అదుపుచేయడంలో పోలీసులు విఫలమవడమే కాకుండా, పక్షపాతధోరణితో హిందువుల పైనే అమానుషంగా లారీదార్జిచేసి వారిని తీవ్రంగా గాయపరిచి , అక్రమ కేసులు బనాయించారని విహెచ్ పి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు.అయితే రాయచోటిలో ఊరేగింపు అన్ని అనుమతులు తీసుకొని ఉత్సవాన్ని నిర్వహించు కుంటుంటే ఆ ఉత్సవానికి ఆటంకాలు కలగకుండా చూడవలసిన బాధ్యత పోలీసులదని వారు గుర్తుచేశారు. ప్రశాంతంగా ఉత్సవాన్ని తాము నిర్వహించుకునే హిందువులపై, ఉత్సవంపై దాడి చేసినవాళ్లను వదిలేసి, తిరిగి హిందువులపై, హిందూ సంస్థలపై కేసు పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్త్రీలను, వృద్ధులను, భక్తులను నిందాపూర్వకంగా మాట్లాడడమే కాకుండా,వారిపై విచక్షణ కోల్పోయి లారీచార్జి చేసి తీవ్రంగా కొట్టారని వారు వాపోయారు. ఒక పథకం ప్రకారం హిందువులపై దాడి చేసి తిరిగి హిందువులను, హిందూ సంస్థలను కేసుల్లో ఇరికించే కుట్ర చేయడం చూస్తుంటే, ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం చేసిన పక్షపాత చర్యగా ఉందని వారు ఆరోపించారు. హిందువుల ఉత్సవాలు ఊరేగింపుల సందర్భంగా ముస్లింలు దాడులు చేస్తారనే భయంతో హిందువుల ఉత్సవాలపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆంక్షలు పెంచడాన్ని వారు నిరసించారు.తక్షణమే ఎస్ ఐ ని సస్పెండ్ చేయాలని, హిందువులపై, హిందూ సంస్థపై పెట్టిన కేసులు ఉపసంహరించి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు.


# మహిళల రక్షణ మాకు ప్రధానం

- ప్రతిరోజు మహిళలను గౌరవించాలి...పూజించాలి
- ఆడపిల్లలను విమర్శిస్తే కఠిన చర్యలు
- పార్టీకి అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- నగర తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు... మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
సృష్టికి మూలమైన మహిళలను ప్రతిరోజు గౌరవించాలి, పూజించాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆమె లేకుంటే కుటుంబ వ్యవస్థలేదని, కుటుంబాలు సక్రమంగా నడవడానికి వారే కారణమని అన్నారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో టీడీపీ రాజమండ్రి పార్లమెంటరీ మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం రౌతు తాతాలు కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల మన ఆలోచన విధానం మారాలని కోరారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, కాని గత ఐదేళ్ల పాలనలో స్త్రీలను అవమానిస్తూ కించపరుస్తూ ఎలా ప్రవర్తించారో అందరికీ తెలుసని అన్నారు. తాను మోసిన పార్టీ జెండా వల్ల తన తల్లి, భార్య ఇబ్బంది పడ్డారని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సతీమణి, కోడలు క్లిష్టమైన పరిస్థితి ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి ముందుకు వచ్చిన నగర తెలుగుదేశం మహిళలందరికీ శిరసువంచి నమస్కరిస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. అందుకే నగర తెలుగు మహిళలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు కూటమి ప్రభుత్వం ఇప్పటికే దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని, మే లో తల్లికి వందనం అమలు చేస్తారని చెప్పారు. మహిళల రక్షణ తమకు చాలా ప్రధానం అని చెప్పారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు దూసుకు వెళుతున్నారని కొనియాడారు. మాజీ మేయరు ఆదిరెడ్డి వీరరాఘవమ్మ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం సహకరిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగాలమ్మ విగ్రహప్రతిష్ఠ మహెూత్సవాలు



### - జక్కంపూడి,చెల్లిబోయిన ప్రత్యేక పూజలు

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గాడాల గ్రామంలో మాతృశ్రీ గంగాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కాలభైరవ గురు సంస్థాన్ పీఠాధిపతులు కాలభైరవ స్వామీజీ పర్యవేక్షణలో శనివారం ఉదయం 8-11 నిమిషాలకు గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవచనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం 7-48 నిమిషాలకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున గణపతి పూజ, గోపుర కలశస్థాపన, గణపతి హెూమం, కాలభైరవ హెూమం,నవగ్రహ వాస్తు పూజ, పరివార దేవతపూజ, జలాధివాసం, ద్వాదశ ప్రదక్షిణలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం కళ వ్యాసం, నేత్రోన్మాలనమ్, ప్రథమ పూజ, కళా హెూమం, మహా పూర్ణాహుతి, శాంతి హెూమం అనంతరం 9-22 నిమిషాలకు గంగాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం అశేష భక్తులతో ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్సీపీ కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గంగాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు కనులారా తిలకించి, దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు, అడపా కనకరాజు, గణేశుల పోశయ్య, కొండపల్లి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు కోడూరి వెంకన్న, పి వీర వెంకట్రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భూముల రీ సర్వేకు మూడు గ్రామాలను పైలట్ విలేజెస్‌గా ఎంపిక




**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం లో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ కింద 3 గ్రామాలను పైలట్ విలేజస్‌గా భూముల రీసర్వేకు ఆమోదించారు. అందులో భాగంగా పొట్లవాయిగూడెం, గండికొత్తగూడెం మరియు సీతారామపురం గ్రామాల ప్రజలకు భూముల రీసర్వే అవగాహన సభ నిర్వహించి,గ్రామ రైతులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కూనవరం వారు, సర్పంచులు,పీసా గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్స్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏయస్‌పి ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు ఏ యస్ పి పంకజకుమార్ మీనా ఆధ్వర్యంలో సోమవారం చింతూరు మండలంలోని మారుముల గ్రామమైన అరెస్ట్ కాబడిన మావోయిస్టు కాక కన్నయ్య గ్రామమైన కలిగొండ గ్రామం లో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వృద్దులకు దుప్పట్లు,బట్టలు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్‌లు, స్నాక్స్ పంపిణి చేశారు. ఆ గ్రామం లో వృద్దులకు, వికలాంగులకు, వితంతువు లకు పెన్షన్ లు వస్తుంది, లేనిది తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ తెల్లం దుర్గా ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
మంగళవారం 11/ మార్చి/2025
www.viswamvoice.com





## నేషనల్ మెడలిస్ట్ త్రిషాల్ రాజ్‌కుమార్‌కు ఘన సన్మానం

- కష్టపడి ఆడి రాజమండ్రికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి
- తల్లిదండ్రులు,నా సంస్థ ద్వారా ప్రోత్సాహకం,ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడానికి సిద్ధం
- నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రీడాకారులు కష్టపడి ఆడి రాజమండ్రి కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, ప్రభుత్వం నుంచి కూడా మీకు తగిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సబ్ జూనియర్ నేషనల్ చాంపియన్షిప్ టేబుల్ టెన్నిస్ పోటీలలో టీం విభాగంలో గోల్డ్ మెడల్ డబుల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అతనికి జరిగిన సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే శ్రీనివాస్ పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు అధ్యక్షత వహించగా టౌన్ హాల్ ట్రస్ట్ బోర్డ్ ప్రెసిడెంట్ మద్దూరి శివ సుబ్బారావు పాల్గొని త్రిషాల్ రాజ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు నగదు బహుమతిని ఇచ్చి ప్రోత్సహించారు. తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జె.వి.వి. అప్పారెడ్డి, కె.సత్యనారాయణ (భీము), కార్యదర్శి మరియు కోచ్ వీ.టీ.వీ. సుబ్బారావు అసోసియేషన్ తరపున త్రిషాల్ రాజ్ కుమార్‌ని సత్కరించి 15 వేల రూపాయలు చెక్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు జగన్నాథం వెంకటరెడ్డి, రెడ్డిరాజు,అర్లపల్లి బోస్,మంచాల బాబ్జి,వి వి సుబ్రహ్మణ్యం,కే బుచ్చిరాజు,పి. వి.వి. సత్యనారాయణ రావు, పి సారంగధరరావు,వరద కిరణ్, త్రిషాల్ రాజ్ కుమార్ తల్లిదండ్రులు సూర్య ప్రకాష్, శ్రీమతి శైలజ ,రాజ్యలక్ష్మి ఫల్గున్, శాంతి నరసారెడ్డి,చంటి వీరబాబు, అడబాల శ్రీకాంత్, అనురాధ సురేష్ కుమార్ మరియు అనేక మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని త్రిషాల్ రాజ్ కుమార్ ను శాలువలు, పూలమాలలతో సత్కరించారు.

## ఘనంగా సోమాలమ్మ ఉగాది ఉత్సవాలకు రాటమహూర్తం

- కోరిన కోర్కెలుతీర్చే తల్లి... శ్యామలాంబ - ఈ ఏడాది కూడా ఘనంగా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు
- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడి ఉత్సవ కమిటీ చైర్మన్ కడియాల వీరభద్రరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోరిన కోర్కెలుతీర్చే కల్పవల్లిగా రాజమండ్రి సోమాలమ్మ తల్లి అని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. కొత్తపేటలోని శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాల కు నాందిగా సోమవారం రాట ముహూర్తం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆదిరెడ్డి అప్పారావు శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కడియాల వీరభద్రరావు, కమిటీ సభ్యులు పిల్లి శ్యామ్ కుమార్, అట్టాడ రవి, క్రి సతీష్, రౌతు వాసు, పాలిక సతీష్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాజమండ్రి సమీప గ్రామాల ప్రజలకు శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారిపై భక్తి విశ్వాసాలు ఉన్నాయని, సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని పేర్కొన్నారు. ఇక్కడ అన్నదానం భారీ స్థాయిలో చేస్తారని, ఒక ఏడాదికి మించి మరో ఏడాది ఘనంగా అన్నదానం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, రెడ్డి రాజు, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, జిల్లా కార్యదర్శి జమ్మి సత్యనారాయణ, టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయ లక్ష్మి, కంటిపూడి శ్రీను, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, కడియాల శ్రీనివాస్ (వాసు), కడియాల శ్యామ్, రుంకాని విజయ్, టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు చాపల చిన్న రాజు, క్రి సూర్య నాయుడు, బోను ఈశ్వరి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎల్ (చింతూరు)టోర్నీ విజేతగా నిలిచిన వి.ఆర్ పురం వారియర్స్



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో చింతూరు సంతపాకల క్రికెట్ గ్రౌండ్ నందు చింతూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి గ్రెజ్ బాల్(మ్యాచ్ బాల్ )క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వి.ఆర్ పురం వారియర్స్ నిలిచింది. చివరి వికట్‌కు భారీ పాట్నర్షిప్ ఇచ్చిన వినోద్24(29)శంకర్ 30 (26) పోరాడి 19.2బంతుల్లో 191పరుగులు చేయగా వి.ఆర్ పురం వారియర్స్ జట్టు 31 పరుగుల తేడాతో సి పి ఎల్ టోర్నీ సీజన్ 1 విజేత గా నిలిచింది. బౌలింగ్ లో వి .ఆర్ పురం వారియర్స్ జట్టు నుండి నిఖిల్ 3వికె ట్లు,జయంత్ 2 వికెట్లు, జయ్ 2వికెట్లతో రాణించారు. టోర్నీ ఫైనల్ లో మాన్ అఫ్ ద మ్యాచ్ బ్యాటింగ్, బౌలింగ్ లో రాణించిన సునీల్ (వి ఆర్ పురం వారియర్స్)కు దక్కింది. అనంతరం సిపిల్ టోర్నీ నిర్వాహకులు విజేతలగా నిలిచిన జట్లకు విన్నర్ రన్నర్ కప్ లతో పాటు మొదటి బహుమతి గా రూ.30000/-, ద్వితీయ బహుమతి రూ. 20000/- దాతల సహాయంతో అందించారు. ఈ బహుమతి కార్యక్రమంలో వైస్ ఎం పి పి చిన్ని, మడివి రాజు (జనసేన ) సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సొంది నాగేశ్వరరావు, సి సి ఎ సభ్యులు గణేష్, ప్రదీప్,రమేష్. పి,సూరి,బుచ్చిరాజు,శంకర్, సురేష్, వినోద్,గంగారాజు, దసరద్, దుర్గ,హరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీలో పదవుల నియామకం

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీ కే విశ్వేశ్వర రెడ్డి పిలుపు..
- సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పట్నాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజమండ్రి నగర కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.టి.కె.విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో నగర కాంగ్రెస్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా,నగర. అనుబంధ విభాగాల కమిటి పదవులను టి.కే విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో ప్రకటించి వారిని అభినందించడం జరిగింది. రాజమండ్రి సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా పట్నాల శ్రీనివాస రావు,తూర్పు గోదావరి జిల్లా మైనారిటీ సెల్ ఛైర్మన్ జాలా నటరాజ్,నగర ఎస్సి సెల్ చైర్మన్ బత్తిన చంద్రరావు,సిటి మైనారిటీ సెల్ ఛైర్మన్ ఎమ్.డి. షేర్ సజ్ దార్ ఆలీ,తూర్పుగోదావరి జిల్లా మైనారిటీ లింగ్విస్టిక్ సెల్ ఛైర్మన్ కిషోర్ కుమార్ జైన్, బ్లాక్ 1 నగర అధ్యక్షులుగా బర్రె సుబ్రహ్మణ్యం నియమించారు. టీ కే మాట్లాడుతూ జిల్లా, నగర పరిధిలో పదవులు పొందిన వీరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి మీ కృషి చాలా అవసరమని, రాబోయే రోజుల్లో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్ షర్మిలను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, ఈ సందర్భంగా పదవులు పొందిన విరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రతిపక్షం లేని అసెంబ్లీకి తాళం వేసి

## పార్టి కార్యాలయంలోనే సమావేశాలు నిర్వహించండి

- ప్రభుత్వ ఖర్చును ఆదా చేయండి. - ప్రతిపక్షం లేని ఏపీ అసెంబ్లీ కి ప్రజా ప్రతిపక్షం అవసరం అని గ్రహించాలి - వుంది అనుకుంటున్న ప్రతిపక్షం మిత్రపక్షంగానే కొనసాగటం దురదృష్టం
- మేడా శ్రీనివాస్, సూచనలు,



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతిపక్షం లేని ప్రభుత్వం పోకచెక్కతో సమానం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఏద్దేవా చేసారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యేక్ష ఎన్నికల ద్వారా గెలుపొందిన ప్రజా ప్రతినిధులు చట్ట సభలోను ప్రతిపక్షాన్ని గెలవాలి, అప్పుడే ఆ ప్రభుత్వానికి పరి పూర్ణనత వుంటుందని ,ప్రజలు ప్రతిపక్ష స్థానం ఇచ్చినప్పటికి నేను ప్రజల పక్షాణ ప్రశ్నించను మిత్రపక్షం గానే ఉంటాననటం ప్రజా ద్రోహంగా భావించాలి, ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డివి రమణమూర్తి,సిమ్మా దుర్గారావు, ఎమ్ డి హుస్సేన్, దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్,దోషి నిషాంత్ ,గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ ,బసా సోనియా,నాగూరు అన్నపూర్ణ ,మాసా సుభద్ర , మాసా ఏసు,వాడపల్లి జ్యోతిష్ , సుంకర వెంకట భాస్కర రంగారావు ,చల్లా సాంబశివరావు, వల్లి వెంకటేష్,అడపా శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

### అన్నచెల్లెల మధ్య ఉండే అనురాగం..

## కుటుంబ కథాచిత్రం 'పౌరుషం'


- అన్ని వర్గాల ప్రజలకు పూర్తిగా నచ్చుతుంది.. - హీరో,దర్శకుడు షెరాజ్ మెహదా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అన్నివర్గాలు మెచ్చే విధంగా కుటుంబ కథా చిత్రంగా 'పౌరుషం' చిత్రాన్ని రూపొందించడం జరిగిందని చిత్ర దర్శకుడు, హీరో షెరాజ్ మెహద వెల్లడించారు. పౌరుషం చిత్రం ప్రమోషన్లో భాగంగా ఆ చిత్ర యూనిట్ ఆదివారం స్థానిక రంభ, ఊర్వశి, మేనక కాంప్లెక్స్ విచ్చేసింది. ఈ చిత్రానికి సంగీ తాన్ని తానే సమకూర్చినట్లు తెలిపారు. ఆడవాళ్ళు లేకుండా మగవాళ్ళు ముందుకు వెళ్ళలేరనే మంచి కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాల్సిందిగా కోరారు. ఈ చిత్రం తనకు మంచి పాత్ర ఇచ్చిన షెరాజ్ మెహ్లాకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆటోలో వేలాడుతూ వ్యవసాయ కూలీలు

- ఘటనలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఆటో వాహన చోదకులు నిబంధనలను తుంగలోకి తొక్కి పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నారు. కొంతమంది ఆటోల్లో నిల్చొని కూడా ప్రయాణిస్తున్నారు. దీంతో ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని కిటకిటలాడుతూ వెళ్తుండడంతో పలు సందర్భాల్లో అదుపుతప్పి ఆటోలు బోల్తా పడి పలువురు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. అనేకమంది గాయాల పాలవుతున్నారు. ప్రమాదాలు జరిగేటప్పుడు కొద్ది రోజులు అధికారులు హడావుడి చేసి కట్టడి చేస్తున్నారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో ఆటో యజమానులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నారు. వ్యవసాయ పనులకు కూలీలు వెళ్లాలంటే ఆటో అవసరం తప్పనిసరి అవుతుంది. దీంతో ఆటో చోదకులు తమ ఇష్టం వచ్చినట్లు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. రోజూ ఎక్కడో ఒక చోట జరుగుతున్న ఘటనలతో అనుభవం లేని ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేని ఆటో డ్రైవర్ల వలన ఎదుటి వాహన చోదకులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఒకే ఆటోలో 30 మందికి పైగా ప్రయాణించడం వల్ల ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు బెంబేలెత్తుతున్నారు. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించినా ఎటువంటి ప్రయోజనం లేకపోతుందని పలువురు నాలుగు చక్రాల వాహనదారులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా మండల పోలీస్ అధికారులు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధిక శాతంలో మితిమీరిన వేగంతో వ్యవసాయ కూలీలను తిప్పే ఆటోలను అదుపులోకి తీసుకోవాలని మండల ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

### యువత సమస్యలపై

## 12న కలెక్టరేట్ దగ్గర ఆందోళన

- బడ్జెట్లో యువతకు మొండి చేయి.. ఫీజు రీఇంబర్స్ మెంట్ పై నిర్లక్ష్యం - పారాచూట్ స్పెల్లింగ్ కూడా రాని ఈవీఎం ఎమ్మెల్యే - గౌతమి సూపర్ బజార్ నిర్మాణం వెనుక కథేంటి - పీఎంకే సత్రం స్థలం అనధికారిక వినియోగం మాటేమిటి - గోదావరిని గుల్ల చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు - ప్రెస్‌మీట్‌లో ధ్వజమెత్తిన మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఈ పథకా అమలకు 1300 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బడ్జెట్ లో కేటాయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆధ్వర్యంలో పోరాటం జరుపుతామన్నారు. వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయం లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ ఆందోళనలో కార్యక్రమంలో యువతను భాగస్వామ్యం చేస్తామన్నారు. యువత, విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. బడ్జెట్లో యువతకు మొండి చేయి చూపారని భరత్ విమర్శించారు. గొప్పగా చెప్పిన 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని ఆయన ప్రశ్నించారు. దావోస్ లో ఒక్క ఎంఓయు కూడా ఎందుకు చేసుకోలేకపోయారని ఆయన నిలదీసారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన అనుభవం ఉందని చంద్రబాబు చెబుతారు కదా మరి మీ రాజనీతి ఏమైపోయిందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చాక అమలు చేయక పోవడం దారుణమని భరత్ అన్నారు. ఇలా ప్రజలను నమ్మించి మోసం చేయటం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా ప్రజలను మోసగించడం కరెక్ట్ కాదన్నారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయించాల్సిన బాధ్యత కూటమిలో భాగం పంచుకున్న బిజెపిపై ఉందా.. లేదా అని ఆయన ప్రశ్నించారు. బోట్లు కూడా మునిగిపోయే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తూ, మరి అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. బోట్ మేన్ సొసైటీలు పనిచేసే చోట డ్రెడ్జింగ్ ఎలా చేస్తారని ఆయన నిలదీశారు.

## ప్రజా పోరాటాలకి గిరిజనులను ఐక్యం చేయడమే ముత్యంకి ఇచ్చే ఘనమైన నివాళి : సిపిఎం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, ప్రజల్ని చైతన్యం చేయడం , ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలు కాపాడుకోవడం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గిరిజనుల ఐక్యం ప్రజా పోరాటాల నిర్వహించడమే అమరజీవి పత్రా ముత్యం కిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ తెలిపారు. సోమవారం నాడు తుమ్మల గ్రామంలో కామ్రేడ్ మొట్టుం రాజయ్య అధ్యక్షతన అమరజీవి పత్రా ముత్యం 11వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేషులు మాట్లాడుతూ తుమ్మల చిడుమూరు ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పత్రా ముత్యం ఎర్రజెండా చేత పెట్టి ప్రజా పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండడంలో గొప్ప నాయకుడుగా ఉండేవాడిని కొనియాడారు. డోలు కొయ్యలు కలని కళాకారులని దేశానికి పరిచయం చేసి తుమ్మల గ్రామానికి మంచి పేరుని తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు పత్రా రమేష్, మొట్టమ్ నాగేశ్వరావు,శాఖా కార్యదర్శులు లెనిన్, గణేష్, పొద్దయ్య, కిట్టయ్య, దుర్గారావు, కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, పాపారావు, జయ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలి

- సావిత్రిబాయి పూలే 128వ సంస్మరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సీతంపేట బీసీ బాలికల వసతి గృహంలో పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నయనాల కృష్ణారావు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 128వ సంస్మరణ జరిగింది. ఎం కే కే ఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ పితాని కోమల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ 18వ శతాబ్దంలో మహిళలకు ఏ హక్కులు లేని కాలంలో సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణే లోని బుధవారంపేట లో మహిళల కోసం ఒక స్కూల్ ని స్థాపించి అదే స్కూల్లో టీచరుగా పనిచేసి దేశంలో తొలి మహిళా టీచర్ అయ్యారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున స్మరించుకోవలిసిన తొలి భారతీయ మహిళ అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే ను బాలికలు ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాణి శకుంతల, రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిడ్లవారి పేటలో సిసి రోడ్ నిర్మాణం



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని గిట్ల వారి పేటలో ఎమ్మెల్యే గ్రాంట్ ద్వారా ఎంజిఎన్ఆర్ జి ఎస్ నిధులతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టారు. ఈ రహ దారి నిర్మించడం వల్ల గ్రామంలోని ప్రజలు ఆందంగా వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణానికి కృషి చేసిన నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు మండల టిడిపి నాయకులు జక్కల ప్రసాద్ బాబు, గంజా సూరిబాబు, వేణు, స్థానికులు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- మండపేట నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు అబ్బిరెడ్డి వీర్రాజు**



**మండపేట మండలం, కేశవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన ప్రియతమ నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 12న తలపెట్టిన యువత పోరులో భాగంగా ఈరోజు మండపేట నియోజక వర్గం వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు అబ్బిరెడ్డి వీర్రాజు మాట్లాడుతూ శాసన మండల సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో బుధవారం జరగబోవు యువత పోరు కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని యువతకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి, పేద విద్యార్థుల చదువులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ కూటమి ప్రభుత్వం చెల్లించకుండా కాలయాపన చేస్తున్నందున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంగా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసే కార్యక్రమానికి విద్యార్థి తల్లిదండ్రులు యువత మన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయవలసిందిగా తెలియచేసారు.

## సావిత్రి బాయ్ పూలే నేటి తరానికి ఆదర్శవంతమైన మహిళ

**- డాక్టర్స్ బోండా - అడ్డాల**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సన్ రైజ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన సావిత్రి బాయ్ పూలే వర్ధంతి సంధర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" సావిత్రి బాయ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారని, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12 న దేశంలో బహుజనులకు మ్నెట్టమ్నెదటి పాఠశాల ప్రారంభించిన గొప్ప మహిళ అని, సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి అని కొనియాడారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసిందని. పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారని తెలిపారు. ప్లేగు వ్యాధి సోకిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడరని,చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో స్వర్గస్థులైనారని తెలిపారు. డా బొండ సూర్యారావు మాట్లాడుతూ" సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారని, ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

## జన సేన ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి

**- వేలాదిగా తరలి రండి - లీలాకృష్ణ పిలుపు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పిఠాపురం లో ఈ నెల 14 న నిర్వహించే జన సేన ఆవిర్భావ దినోత్సవంకు కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు తరలి రావాలని మండపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ పేర్కొన్నారు.మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహణపై మండపేట నియోజకవర్గ జనసేన సన్నాహక సమావేశం మండపేట శ్రీ సూర్య కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది. నియోజకవర్గ నలుమూలల పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. ఈ సమావేశానికి మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అధితులుగా అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త బందారు శ్రీనివాస్ , సభ కార్యాచరణ నియోజకవర్గ సమన్వయకర్తలు గంగారపు రాందాస్ చౌదరి , తాడి మోహన్ కుమార్ పాల్గొన్నారు. తొలుత లీలకృష్ణ వారికి శాలువా కప్పి, పూలమాలలు సత్కరించారు. అనంతరం హలో మండపేట, ఛలో పిఠాపురం ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను విడుదల చేశారు. మరో కుంభమేళను తలపించేలా పిఠాపురంలో సభ జరుగబోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు, పేరున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండపేట టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, కార్యదర్శి కొమ్మిశెట్టి సూరిబాబు, సంయుక్త కార్యదర్శి దాలపర్తి శ్రీనివాస్, మండపేట మండల అధ్యక్షులు కుంచె దుర్గాప్రసాద్, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు తుట్టుపు నాగరాజు, రాయవరం మండల అధ్యక్షులు వల్లూరి సత్యప్రసాద్ జనసేన నాయకులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది

**- యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి**
**- మార్చి 12 వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలు**
**- మండపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట త్రిమూర్తులు పిలుపు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీన డా.బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా కేంద్రంగా వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనమండలి సభ్యులు, మండపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు గంధం రవి, నియోజకవర్గ విభాగాల అధ్యక్షులు విద్యార్థి విభాగం అబ్బిరెడ్డి వీర్రాజు, రైతు విభాగం పుట్టా కృష్ణ బాబు, ఐటి వింగ్ యరమాటి వెంకన్నబాబు, మేడిశెట్టి దుర్గారావు, లీగల్ సెల్ టి.వి.గోవిందరావు, తణుకు అశోక్, బిల్లకుర్తి ఆంజి, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 12వ తేదీ వైయస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండపేట నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేసి తదనంతరం జిల్లా కేంద్రంగా కలెక్టర్లకు యువత పోరు కార్యక్రమము ద్వారా విద్యార్థులు యువతకు న్యాయం చేకూర్చాలనే డిమాండ్లతో వినతి పత్రం అందచేయడం జరుగుతుందని తోట త్రిమూర్తులు తెలియచేసారు.

## కమ్మ మహాజన సంఘం అధ్యక్షులుగా రెడ్డి రాజబాబు

**- ఏకగ్రీవంగా ఎన్నిక**
**- అభినందనలు తెలిపిన రాజబాబు ఫ్రెండ్ సర్కిల్**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట కమ్మ మహాజన సంఘం అధ్యక్షు ంగా ఎన్నికైన రెడ్డి రాధాకృష్ణ (రాజబాబు)ను నాళం వారి వీధి లో ఉన్న ఆయన కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి దుష్మాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన మారేడువబాక గ్రామ సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, పెంకే గంగాధారం, గోడి సుబ్రమణ్యం, రామోజీ కృష్ణ, రాజబాబు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు భవిష్యత్లో రాజబాబు గారు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించినవారిలో ముక్కా దాలియ్య, పంపన శ్రీనివాస్, పెంకే వెంకట్రావు, పిఠాపురం సత్యనారాయణ, విరాట్ రాజు, మల్లేశ్వరరావు, తాడి రామారావు, దుగ్గిరాల రాంబాబు, లేగా వెంకన్న, సూరంపూడి సత్య ప్రసాద్,దాసరి సత్యనారాయణ, కోళ్ళ శ్రీనివాస్, దుగ్గిరాల గణేష్, తదితరులు పాల్గొన్నారు

## హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై విశేష పూజలు



**కాకినాడ రూరల్ (కరప), విశ్వం వాయిస్ న్యూస్.** నడకుదురు రామ లింగేశ్వర కాలనీలో వెలసి న శ్రీ విజయ గణపతి స్వామి వారి ఐదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ తిపర్న మాణి క్యాలరావు జ్ఞాపకార్థ అతని కుమార్తె మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు అయిన టి. ఆదిలక్ష్మి,రామలక్ష్మి, సూర్యప్రకాశ రావులు కుటుంబం అంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసి స్వామివారికి విశేష పూజలు చేశారు.గొట్టిముక్కల సుందర విశ్వేశ్వరరావు పూజారిచే పిల్లలు చే నృత్య కార్యక్రమాలు, పెద్దలచే ఊరేగింపులు అభిషేకాలు, అర్చనలు,భజన కార్యక్రమం చేయించారు. యంగ్ మైండ్స్ రేపటి కోసం పౌండర్ వాకాడ వెంకటరమణ చిన్న మాస్టారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హిందువులు అంతా బంధువులుగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా టి ఆదిలక్ష్మి,ని సత్కరించారు. ఈ సందర్భంగా టి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తమ నాన్న పేర మీద ఆయన గుర్తుగా ఈ పూజా కార్యక్రమాలు చేయిస్తున్నామని, హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై ఇటువంటి కార్యక్రమాలు అందరూ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి, శ్రీమన్నారాయణ, చాగంటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ చేసిన పరిధిలోని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ ఐ ఎం వి వి బి కుమార్ తెలిపారు. వివరాలు ప్రకారం కాకినాడ నార్త్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవిస్తూ ముగ్గురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో ఉన్నారు.

ఎక్సైజ్ పోలీసుల తనిఖీలలో భాగంగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న పేర్ల అచ్చయ్య (దుమ్ములపేట), వీర దుర్గ సూర్యప్రసాద్ (గైగులపాడు), పిల్లి వీరబాబు (కొత్త గైగలపాడు) అను ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కె రామ్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో ఎస్సై ఎంవివి బి కుమార్ మరియు సిబ్బంది పాల్గొనన్నారు.

## జనసేన నుంచి వరుపుల తమ్మయ్యబాబు సస్పెన్సన్!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ఛార్జి వరుపుల తమ్మయ్యబాబుపై పార్టీ వేటు పడింది. పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ప్రత్తిపాడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్వేత పట్ల తమ్మయ్యబాబు అనుచితంగా ప్రవర్తించడమే ప్రధాన కారణం. ఆస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్యురాలు శ్వేత, ఆమె సిబ్బందిపై తమ్మయ్యబాబు తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. ఒక కార్యకర్త ఆరోగ్యంపై పరామర్శకు ఆస్పత్రికి వెళ్లిన తమ్మయ్యబాబు వైద్యం అందించే విషయంలో సిబ్బందితో తమ్మయ్యబాబు నోరేసుకు పడ్డారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్నుల సొమ్ములతోనే కదా మీరు జీతాలు తీసుకుంటూ ఉన్నారు. వళ్ళు దగ్గర పెట్టుకొని ఉద్యోగం చేయండని హెచ్చరిస్తూ వైద్యురాలు శ్వేతపై తమ్మయ్యబాబు ఆగ్రహంతో విరుచుకు పడ్డారు. ఈ (వి)చిత్రం సామాజిక మాధ్యమాంల్లో బాగా ప్రచారం జరిగింది. దీంతో ఇది జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన తీవ్రంగా ప్రతిస్పందించారు. జరిగిన సంఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖకు ఆయన మీడియా ద్వారా మౌఖిక ఆదేశాలు జారీచేసారు. అంతే కాకుండా జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నివేదికను తనకు సమర్పించాలని జిల్లా పార్టీ అధ్యక్షుడుని ఆదేశించారు. తర్వాత తుమ్మయ్యబాబుపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. వరుపుల తమ్మయ్య బాబును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ వేములపాటి అజయ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జనసేన పార్టీ నుం చి ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. "ప్రత్తిపాడు నియోజక వర్గం పార్టీ ఇంఛార్జి తమ్మయ్య బాబును అధిష్ఠానం నిర్ణయం మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. సీహెచ్సీ ఘటనపై అందిన నివేదికను, వివరణలను పరిగనణలోకి తీసుకున్నాం. విధి నిర్వహణలో ఉన్న వైద్యురాలిపై అనుచితంగా ప్రవర్తించి, దుర్భాషలాడట దురదృష్టకరం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది సంచలనంగా మారింది. తప్పు చేసిన వారిని పవన్ వదలరు అనడానికి ఇది నిదర్శనంగా నిలిచింది. శనివారం రాత్రి మహిళా వైద్యులు శ్వేతతో తమ్మయ్యబాబు దురుసుగా వ్యవహరించిన అనుచిత వైఖరిపై ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఆదివారం సాయంత్రం వరకూ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విమర్శల ఫలితంగానే రాత్రికి రాత్రే 24 గంటల లోపే వరుపుల తమ్మయ్యబాబు సస్పెన్షన్ వేటు పడింది.

## ఆవిర్భావ సభ భద్రత ఏర్పాట్లుపై నాదెండ్ల మనోహర్ సమీక్ష



**కాకినాడ, పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో కలసి సభా ప్రాంగణం పరిశీలన పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సాయంత్రం చిత్రాడ దగ్గరి సభా స్థలిని పరిశీలించారు. సభకు తరలి వచ్చే లక్షలాది కార్యకర్తలు, అభిమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపులు, నిర్దేశిత పార్కింగ్ స్థలానికి వాహనాలు తేలికగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ చేస్తున్న ఏర్పాట్లను అధికారులకి తెలియచేశారు. అనంతరం ప్రధాన వేదిక, డీ జోన్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ, మీడియా గ్యాలరీ, వీఐపీ గ్యాలరీలను పరిశీలించారు. సభా ప్రాంగణంలోనూ, హైవే వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com